ప్రైవేటు సెక్యూరిటీని నియమించుకున్న జగన్



TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం జూన్ 18,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూన్ 18,2024 పేజీలు :8 వెల :రూ

# పోలవరానికి జగన్ ద్రోహం...

# క్షమించరాని నేరం



**-చేతకాని వ్యక్తి పాలిస్తే ఏమవుతుందో చెప్పడానికి ఈ ప్రాజెక్టే నిదర్శనం**

**-నిర్మాణానికి నాలుగేళ్లు పడుతుందని అధికారుల మాట**

**-లోతుగా అధ్యయనం చేయాలి**

**-మా కష్టం బూడిదలో పోసిన పన్నీరైంది**

**-ఆవేదన, బాధతో వెల్లడించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**-పోలవరం ప్రాజెక్టులో క్షేత్రస్థాయి పరిశీలన**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు.

**తెదేపా హయాంలోనే 72 శాతం పూర్తి..**

"పోలవరం ప్రాజెక్టు కోసం నేను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం. 15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయి"

**రాష్ట్రానికి శాపంగా జగన్..**

"రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ మిగతా 2 పేజీలో

## 28 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ..



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

హైదరాబాద్: రాష్ట్రంలో 28 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమ వారం ఉత్తర్వులు జారీ చేసిం ది. పలు జిల్లాల ఎస్పీల తోపా టు ఆ స్థాయి అధికారు లను బదిలీ చేసింది. ఇటీవల పలు జిల్లాలకలెక్టర్లను మార్చిన ప్రభుత్వం.. తాజాగా ఎస్పీలను మార్చుతూ ఉత్తర్వులి చ్చింది. డీఐజీ, ఆపై స్థాయి అధికా రులకు సంబంధించిన బదిలీలపై త్వరలోనే ఆదేశాలు వస్తాయని భావిస్తున్నారు.ఎల్.సుబ్బరాయుడు (హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ), పీజేపీసీ ఛటర్జీ (కమాండెంట్, యాపల్‌గూడ బెటాలియన్, ఆదిలాబాద్), ఎంఏ బారీ (వరంగల్ మధ్యమండలం డీసీపీ), బి.రామ్‌ప్రకాశ్, (డిచ్‌పల్లి బెటాలియన్ కమాండెంట్), పి.సీతారాం (జనగామ ఎస్పీ)లను డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ సారథిగా ఇంకా ఎవరికీ బాధ్యతలు అప్పగించలేదు

## వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

**అక్షర విజేత తెలంగాణ స్టేట**



కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగనున్నారు. రాహుల్ గాంధీ ఖాళీ చేయబోయే కేరళలోని వయనాడ్ స్థానం నుంచి ఆమె లోక్‌సభ ఉప ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి గెలిచిన రాహుల్.. కీలకమైన ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలోనే కొనసాగనున్నారు. కేరళలోని వయనాడ్‌ను వదులుకోనున్నారు. ఈ స్థానం నుంచి ఉప ఎన్నికలో ప్రియాంకా గాంధీ పోటీ చేస్తారు. రాహుల్ సీటుపై సోమవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో జరిగిన పార్టీ సీనియర్ నేతల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో సోనియా, రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. సమావేశానంతరం ఖర్గే మీడియాతో మాట్లాడారు. మిగతా 2 పేజీలో



## ఛత్తీస్‌గఢ్ కరెంటుతో నష్టం రూ.6 వేల కోట్లు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు వల్ల భారీ నష్టం వాటిల్లిందని జ్యుడిషియల్ కమిషన్‌కు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు తెలిపాయి. బహిరంగ మార్కెట్‌లో చౌకగా కరెంటు లభిస్తుండగా.. అంతకుమించి సొమ్మును ఛత్తీస్‌గఢ్‌కు చెల్లించాల్సి వచ్చిందని పేర్కొన్నాయి. ఒక్కో యూనిట్‌ను రూ.3.90లకే కొనేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో తెలంగాణ సర్కారు 'విద్యుత్ కొనుగోలు ఒప్పందం'(పీపీఏ) చేసుకుందని మాజీ సీఎం కేసీఆర్ ఇటీవల జ్యుడిషియల్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. పైగా ఈఆర్‌సీ ఆమోదం తెలిపిన తర్వాత దానిపై అభ్యంతరాలుంటే 'విద్యుత్ అప్పిలేట్ ట్రైబ్యునల్'కు, ఆ తర్వాత సుప్రీంకోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని.విచారణ జరిపే అధికారం జ్యుడిషియల్ కమిషన్‌కు ఉండదంటూ అభ్యంతరం తెలిపారు. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన పీపీఏ, తదనంతర పరిణామాలపై అటు , మిగతా 2 పేజీలో



**-రూ.3.90కే ఒక్కో యూనిట్ కొనుగోలుకు ఒప్పందం అయిన ఖర్చు రూ.5.64**

**-రూ.1,715 కోట్ల బకాయిలు కట్టాలని ఛత్తీస్‌గఢ్ డిమాండ్**

**-జ్యుడిషియల్ కమిషన్‌కు ఇచ్చిన నివేదికలో డిస్కంల వెల్లడి**

## 10 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి!



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రాష్ట్రంలోని మల్టీ జోన్-1(వరంగల్) పరిధిలోని 19 జిల్లాల్లో దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు. ఇందుకు సంబంధించి ఏ క్షణమైనా ఉత్తర్వులు వెల్లడి కావచ్చని సమాచారం. ఆ వెంటనే వారికి కేటాయించిన కొత్త స్థానాల్లో చేరనున్నారు. భాషా పండితులు, పీఈటీలతోపాటు సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ) కూడా ఆయా సబ్జెక్టు నిపుణులుగా పదోన్నతి పొందనున్నారు. ఉద్యోగోన్నతి పొందే మొత్తం టీచర్లలో 5,800 మందికిపైగా భాషా పండితులు, మిగతా 2 పేజీలో

## ఎక్స్‌ప్రెస్ రైలును ఢీకొట్టిన గూడ్సు

**-బెంగాల్‌లో ఘోర ప్రమాదం**

**-9 మంది దుర్మరణం**

**-వారిలో ఇద్దరు రైల్వే సిబ్బంది**

**-41 మందికి గాయాలు**

**-గూడ్సు అతివేగమే దుర్ఘటనకు కారణమని ప్రాథమికంగా నిర్ధారణ**

**-మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

పశ్చిమబెంగాల్‌లోని రంగాపానీ స్టేషన్ సమీపంలో గూడ్సు ఢీకొన్న అనంతరం గాల్లోకి లేచిన కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ బోగీకోల్‌కతా, న్యూ జల్పాయిగుడీ: పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఘోర రైలుప్రమాదం చోటుచేసుకుంది. దార్జీలింగ్ జిల్లాలోని రంగాపానీ స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను.. వేగంగా దూసు మిగతా 2 పేజీలో






అక్షర విజేత
మంగళవారం జూన్ 18,2024
హైదరాబాద్

## వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

రాహుల్ ఖాళీ చేస్తున్న వయనాడ్ నుంచి ప్రియాంకను బరిలోకి దించాలని నిర్ణయించామని తెలిపారు. 'రాహుల్ రెండు చోట్ల నుంచి గెలిచారు. చట్టం ప్రకారం.. ఒక సీటును ఆయన వదులుకోవాలి. రాయ్ బరేలీ ఎంచుకుని వయనాడ్‌ను వదులుకోవాలని సమావేశంలో నిర్ణయించాం. అక్కడి నుంచి ప్రియాంక పోటీ చేస్తారు' అని ఖర్గే వెల్లడించారు. రాహుల్ గాంధీ మంగళవారంలోగా ఏదో ఒక సీటును వదులుకోవాల్సి ఉంది. దీంతో సోమవారమే నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్ష నేత పదవిని రాహుల్‌కు అప్పగించడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఖర్గే తెలిపారు. వయనాడ్ నుంచి ప్రియాంక ఎన్నికైతే తొలిసారిగా పార్లమెంటులోకి ఆమె అడుగుపెడతారు.ఆమె ఎన్నికల్లో గెలిస్తే ముగ్గురు గాంధీలు ఒకే సమయంలో పార్లమెంటులో ఉన్నట్లవుతుంది (సోనియా, రాహుల్, ప్రియాంక). వయనాడ్‌లో రాహుల్ గాంధీ 64.7శాతం ఓట్లు సాధించారు. ఆయన సమీప ప్రత్యర్థి, సీపీఐకి చెందిన అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సురేంద్రన్‌కు 1.3 లక్షల ఓట్లు వచ్చాయి.వయనాడ్‌కు వస్తూనే ఉంటా: రాహుల్ రాయ్‌బరేలీ, వయనాడ్‌లతో తనకు భావోద్వేగ బంధం ఉందని రాహుల్ గాంధీ తెలిపారు. 'గత ఐదేళ్లలో వయనాడ్ ఎంపీగా అద్భుతమైన అనుభవాలను సంపాదించా. ఇక్కడి ప్రజలు క్లిష్ట సమయాల్లో నాకు మద్దతుగా నిలిచారు. పోరాడే శక్తినిచ్చారు. దానిని ఎన్నటికీ మరిచిపోను. వయనాడ్‌ను సందర్శిస్తూనే ఉంటా' అని రాహుల్ వివరించారు. కష్టపడి వయనాడ్‌లోని ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండేలా చూసుకుంటానని ప్రియాంకా గాంధీ తెలిపారు. రాహుల్ ప్రాతినిధ్యం లేదన్న అంశాన్ని ప్రజలు మరిచిపోయేలా పని చేస్తానన్నారు. రాయ్‌బరేలీతో తనకు 20ఏళ్ల బంధం ఉందని, అది ఎన్నటికీ చెరిగిపోదని తెలిపారు.

**దక్షిణాది నుంచి మూడో గాంధీ**

1972 జనవరి 12న జన్మించిన 52 ఏళ్ల ప్రియాంకా గాంధీ 1997లో రాబర్ట్ వాద్రాను వివాహమాడారు. ఆమెకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2019 జనవరి 23న పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. అంతవరకు ఆమె పరోక్షంగా కుటుంబ సభ్యులకు రాజకీయ ప్రచారం చేస్తూ వస్తున్నప్పటికీ అధికారికంగా పార్టీ బాధ్యతలు చేపట్టడం అదే తొలిసారి. తొలుత తూర్పు ఉత్తర్ ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఆ తర్వాత ఉత్తర్ ప్రదేశ్‌కు పూర్తి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో ఆమె విస్తృతంగా పర్యటించి, ప్రచారం చేసినా కాంగ్రెస్‌కు చెప్పుకోదగ్గ సీట్లు, ఓట్లు రాలేదు. అయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా నిరంతరం యూపీలో ప్రజా సమస్యలపై ఆందోళనలు, ఉద్యమాలు చేస్తూ వచ్చారు. దాని ఫలితంగానే తాజా ఎన్నికల్లో ఇండియా కూటమి ఎన్డీయే కంటే అధిక సీట్లు దక్కించుకోగలిగింది. వయనాడ్‌లో ఆమె గెలిస్తే దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించిన గాంధీ కుటుంబంలోని మూడో వ్యక్తిగా గుర్తింపు పొందుతారు. ఇదివరకు ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. మరోవైపు కాంగ్రెస్.. పార్టీ కాదని, అది ఒక కుటుంబ కంపెనీ అని భాజపా వ్యాఖ్యానించింది. వారసత్వ రాజకీయాలకు ఇది రుజువని విమర్శించింది. వయనాడ్ నుంచి ప్రియాంకను బరిలోకి దింపాలని అధిష్ఠానం నిర్ణయించడాన్ని కాంగ్రెస్ పార్టీ కేరళ విభాగం స్వాగతించింది.

**ఛత్తీస్‌గఢ్ కరెంటుతో నష్టం రూ.6 వేల కోట్లు**

నష్టం ఎలాగంటే..: ఒప్పందం ప్రకారం ఒక్కో యూనిట్ కొనుగోలు ధర రూ.3.90 మాత్రమే అని కేసీఆర్ తెలిపారు. కానీ, 2017 నుంచి 2022 వరకు కొన్న 17,996 మిలియన్ యూనిట్లకు ఛత్తీస్‌గఢ్‌కు తెలంగాణ డిస్కంలు రూ.7,719 కోట్లు చెల్లించాయి. ఇంకా రూ.1,081 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని డిస్కంలు చెబుతున్నాయి. కరెంటు సరఫరా(ట్రాన్స్‌మిషన్) లైన్ ఛార్జీలు రూ.1,362 కోట్లు దీనికి అదనం. ఇవన్నీ లెక్కిస్తే ఒక్కో యూనిట్ ఖర్చు రూ.5.64 అయిందని డిస్కంలు వెల్లడించాయి. ఒప్పందం ప్రకారం రూ.3.90 చొప్పున చెల్లించాల్సిన ధరతో పోలిస్తే దాదాపు రూ.3,110 కోట్ల అదనపు భారం పడిందని తెలిపాయి. బకాయిలపై రెండు రాష్ట్రాల విద్యుత్ సంస్థల మధ్య వివాదం ఇంకా తేలలేదు. రూ.1,081 కోట్ల బకాయిలున్నట్లు తెలంగాణ డిస్కంలు చెపుతుండగా..రూ.1,715 కోట్లు ఇవ్వాలని ఛత్తీస్‌గఢ్ విద్యుత్తు సంస్థలు చెబుతున్నాయి. ఈ సొమ్మును తెలంగాణ డిస్కంల నుంచి ఇప్పించాలని 'విద్యుత్ అప్పిలేట్ ట్రైబ్యునల్'లో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. 2017 ఆఖర్లో ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు కరెంటు సరఫరా ప్రారంభమైంది. పీపీఏలో పేర్కొన్న వెయ్యి మెగావాట్లు ఎన్నడూ పూర్తిగా సరఫరా కాలేదు. బకాయిల చెల్లింపులపై వివాదంతో 2022 ఏప్రిల్ నుంచి సరఫరా నిలిచిపోయింది. ఒప్పందం ప్రకారం 2017 నుంచి 2022 మధ్యకాలంలో సైతం పూర్తిస్థాయిలో కరెంటు రాకపోవడంవల్ల రూ.2,083 కోట్లు చెల్లించి బహిరంగ మార్కెట్లో కొనాల్సి వచ్చిందని తెలంగాణ డిస్కంలు తెలిపాయి.

**రూ.261 కోట్లు కట్టాలని నోటీసు ఇచ్చిన పీజీసీఐఎల్**

'ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు తెచ్చుకునేందుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (పీజీసీఐఎల్)తో 1,000 మెగావాట్ల సరఫరాకు లైన్ కారిడార్‌ను అద్దెకు తీసుకునేందుకు తెలంగాణ డిస్కంలు రిజర్వు చేసుకోవాల్సి వచ్చింది. ఈ అద్దె భారం కూడా విద్యుత్తు సంస్థలపై పడింది. లైన్ బుకింగ్ ఒప్పందం ప్రకారం కరెంటు తెచ్చుకున్నా.. తెచ్చుకోకపోయినా పీజీసీఐఎల్‌కు ఛార్జీలు కట్టాల్సిందే. ఈ లెక్కన కరెంటు రాకున్నా రూ.638 కోట్ల అదనపు ఛార్జీలు కట్టారు. దీనికితోడు మరో 1000 మెగావాట్ల సరఫరాకు అడ్వాన్సుగా కారిడార్‌ను గత ప్రభుత్వం రిజర్వు చేసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి అదనంగా మరో వెయ్యి మెగావాట్ల కరెంటు లభించే అవకాశం లేకపోవడంతో ఈ కారిడార్‌ను ఆ తర్వాత రద్దు చేసుకుంది. ఈలోగా జరగాల్సినంత నష్టం జరిగింది. ముందుగా రిజర్వు చేసుకున్నందువల్ల పరిహారం కింద రూ.261 కోట్లు కట్టాలని డిస్కంలకు పీజీసీఐఎల్ నోటీసులు జారీ చేసింది. కారిడార్ రిజర్వు ఒప్పందం హడావుడిగా చేసుకోవటం వల్లే ఈ అదనపు చెల్లింపుల సమస్య తలెత్తింది' అని జ్యుడిషియల్ కమిషన్‌కు డిస్కంలు తెలిపాయి.

## పోలవరానికి జగన్ ద్రోహం... క్షమించరాని నేరం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

**రాష్ట్రానికి శాపంగా జగన్..**

"రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారు"

**వేల కోట్ల ప్రజాధనం వృథా..**

"ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీతనం ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?. ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇది" అని చంద్రబాబు అన్నారు.

## 10 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి!

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని మల్టీ జోన్-1(వరంగల్) పరిధిలోని 19 జిల్లాల్లో దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు. ఇందుకు సంబంధించి ఏ క్షణమైనా ఉత్తర్వులు వెల్లడి కావచ్చని సమాచారం. ఆ వెంటనే వారికి కేటాయించిన కొత్త స్థానాల్లో చేరనున్నారు. భాషా పండితులు, పీఈటీలతోపాటు సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ) కూడా ఆయా సబ్జెక్టు నిపుణులుగా పదోన్నతి పొందనున్నారు. ఉద్యోగోన్నతి పొందే మొత్తం టీచర్లలో 5,800 మందికిపైగా భాషా పండితులు, పీఈటీలే ఉన్నారు. రాష్ట్రంలోని భాషా పండితులు, పీఈటీల 15 ఏళ్ల కల ఫలిస్తూ.. స్కూల్ అసిస్టెంట్లుగా ఎట్టకేలకు పదోన్నతి పొందనున్నారు. మల్టీ జోన్-1లోని 19 జిల్లాల్లో సుమారు 4,900 మంది భాషా పండితులు, 900 మంది పీఈటీలు ఉన్నారు. అత్యధికంగా నిజామాబాద్‌లో 454 మంది భాషా పండితులు, ఖమ్మం జిల్లాలో 107 మంది పీఈటీలు పదోన్నతి అందుకోనున్నారు. దీంతో భాషా పండితులు.. స్కూల్ అసిస్టెంట్ భాషా ఉపాధ్యాయులు, పీఈటీలు.. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు అవుతారు. వారిలో నాలుగో వంతు మందికి రెండు ఇంక్రిమెంట్లు దక్కనున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో మల్టీ జోన్-2(హైదరాబాద్)లోని 14 జిల్లాల్లో కూడా పదోన్నతులు లభించనున్నాయి.

## ప్రైవేటు సెక్యూరిటీని నియమించుకున్న జగన్

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన భద్రత కోసం ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఒక ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా నియమించుకున్న సుమారు 30 మంది సిబ్బంది సోమవారం తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయానికి వచ్చారు. తొలుత ఒకేసారి అంతమంది సఫారీ సూట్లలో భరతమాత విగ్రహం కూడలి వద్ద నిలబడటంతో హడావుడి నెలకొంది. వారికి అనుమతి వచ్చిన తర్వాత క్యాంపు కార్యాలయంలోకి వెళ్లారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు, పాదయాత్ర సమయంలో ప్రైవేటు భద్రతా సిబ్బందిని పెద్ద సంఖ్యలో జగన్ నియమించుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి జగన్‌కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి స్థాయిలోనే భద్రతను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు మాజీ అవడంతో పాటు, అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా ఆయన పార్టీకి దక్కలేదు. ఇకపై జగన్ ఓ మాజీ ముఖ్యమంత్రిగా, సాధారణ ఎమ్మెల్యేగా మాత్రమే కొనసాగాల్సి ఉంటుంది. దీనికి అనుగుణంగానే ఆయన భద్రతలో మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా ప్రైవేటు సిబ్బందిని జగన్ సిద్ధం చేసుకున్నారు. ఇకపై జగన్ ఓ మాజీ ముఖ్యమంత్రిగా, సాధారణ ఎమ్మెల్యేగా మాత్రమే కొనసాగాల్సి ఉంటుంది. దీనికి అనుగుణంగానే ఆయన భద్రతలో మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా ప్రైవేటు సిబ్బందిని జగన్ సిద్ధం చేసుకున్నారు.

**సీఎంగా ఉండగా ప్రత్యేక చట్టం**

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తనకు, తన కుటుంబ సభ్యులకు రాష్ట్రంలోనే కాదు.. దేశంలో, విదేశాల్లో ఎక్కడైనా ఏ సందర్భంలోనైనా అత్యంత సమీపం నుంచి భద్రత (ప్రాక్సిమేట్ సెక్యూరిటీ) కల్పించేందుకు స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్(ఎస్ఎస్‌జీ)ను ఏర్పాటు చేస్తూ ఒక చట్టాన్నే జగన్ తీసుకువచ్చారు. ఇలా ఒక ముఖ్యమంత్రి తన కుటుంబం కోసం ఎస్ఎస్‌జీని ఏర్పాటు చేసుకోవడం దేశంలో అదే మొదటిసారి కావడం గమనార్హం.

## శ్రీశైలంలో సంప్రదాయ నృత్య ప్రదర్శన



అక్షరవిజేత, శ్రీశైలం :

శ్రీశైలం దేవస్థానం నిర్వహించిన ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన వేదికపై సోమవారం గుంటూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో శివతాండవం, హరహరశంభో, ఓం. శివోహం, కలింగ నర్తన, తాండవ నృత్యకరి, భో... శంభో, తదితర గీతాలకు ఎం. స్వాతి, ఎం. వెంకటరమణ, కె. వైష్ణవి, కె. వైభవి, పి. ప్రణతి, ఆర్. శ్రీకళ, ఎ. పుణ్యవతి, కె.దివ్య, కె. భవ్య, బి. హేమ, ఎం. మనశ్విని, ఎన్. కౌషిక్, ఎల్. యశస్విని, సి. హెచ్. లక్ష్మీ చేతన తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ బ్రిడ్జి పై యువతి ఆత్మహత్యాయత్నం





అక్షర విజేత, రంగారెడ్డి బ్యూరో

శేర్లింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి పై నుండి దూకి యువతి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. దూకే ప్రయత్నం చేస్తుండగా గమనించిన మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే యువతిని కాపాడి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. యువతి ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ఎక్స్‌ప్రెస్ రైలును ఢీకొట్టిన గూడ్స్

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది మృత్యువాతపడ్డారని రైల్వే సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. మరో 41 మంది గాయపడ్డారని తెలిపారు. మృతుల్లో గూడ్స్ రైలు పైలట్, ఎక్స్‌ప్రెస్ రైలు గార్డు ఉన్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య పెరిగే ముప్పుందని అధికారులు తెలిపారు. మరోవైపు బెంగాల్ పోలీసులు మాత్రం మృతుల సంఖ్యను 15గా పేర్కొనడం గమనార్హం.

**ప్రమాదం ఎలా జరిగిందంటే..**

త్రిపుర రాజధాని అగర్తలా నుంచి బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని సియాల్‌దహ్‌కు బయలుదేరిన కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం ఉదయం 8:27 గంటలకు ఉత్తర బెంగాల్‌లోని దార్జిలింగ్ జిల్లాలో రంగాపానీ స్టేషన్‌ను దాటింది. అనంతరం రానీపత్రా రైల్వేస్టేషన్, ఛత్తర్‌హాట్ జంక్షన్‌ల మధ్య ఆగింది. గూడ్స్ రైలు ఉదయం 8:42 గంటలకు రంగాపానీని దాటి దూసుకొచ్చింది. అదే ట్రాక్‌పై నిలిపి ఉన్న కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌ను 8:55 గంటల సమయంలో వెనక నుంచి ఢీకొట్టింది. ప్రమాద స్థలం ఉత్తర బెంగాల్‌లోని న్యూ జల్పాయిగుడీ స్టేషన్‌కు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉంది.

**గాల్లోకి లేచిన బోగీ**

ప్రమాద తీవ్రతకు కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన గార్డు కోచ్, రెండు పార్సిల్ కోచ్‌లు, ఒక జనరల్ బోగీ (మొత్తం నాలుగు కోచ్‌లు) పట్టాలు తప్పాయి. వాటిలో ఒకటి గూడ్స్ రైలు ఇంజిన్‌పైకి ఎక్కి.. గాల్లో భయానక స్థితిలో వేలాడుతూ ఉండటం ప్రమాద స్థాయికి అద్దం పట్టింది. దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే స్థానికులతోపాటు జిల్లా అధికార వర్గాలు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నాయి.

**పనిచేయని ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ**

రైళ్ల రాకపోకలను నియంత్రించే ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ రానీపత్రా రైల్వేస్టేషన్, ఛత్తర్‌హాట్ జంక్షన్ మధ్య సోమవారం ఉదయం 5:50 గంటల నుంచి పనిచేయలేదు. సాధారణంగా ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలు తలెత్తినప్పుడు.. రైళ్లకు స్టేషన్ మాస్టర్ 'టీఏ 912' అనే లిఖితపూర్వక అనుమతిని జారీ చేస్తారు. అది అందితే- ఆ సెక్షన్‌లోని అన్ని రెడ్ సిగ్నళ్లను (సాంకేతిక లోపం కారణంగా ఉంటాయి కాబట్టి) రైలు దాటుకొని వెళ్లొచ్చు. రానీపత్రా స్టేషన్ మాస్టర్ కంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు 'టీఏ 912' జారీ చేశారు. అదే స్టేషన్ మాస్టర్ గూడ్స్ రైలు పైలట్‌కూ 'టీఏ 912' ఇచ్చారు. "ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ పనిచేయడం లేదు. కాబట్టి రానీపత్రా రైల్వేస్టేషన్, ఛత్తర్‌హాట్ జంక్షన్ మధ్య అన్ని ఆటోమేటిక్ సిగ్నళ్లను దాటి వెళ్లేందుకు అనుమతి ఇస్తున్నా" అని అందులో పేర్కొన్నారు. రానీపత్రా రైల్వేస్టేషన్, ఛత్తర్‌హాట్ జంక్షన్ మధ్య 9 సిగ్నళ్లు ఉన్నాయని.. వాటిలో ఎరుపు రంగు హెచ్చరిక సహా ఏ సిగ్నల్ కనిపించినా పట్టించుకోకుండా దాటేయొచ్చని అందులో సూచించారు.

**పరిమితికి మించిన వేగమే కారణమా?**

సిగ్నల్ నియమాలను గూడ్స్ రైలు పైలట్ ఉల్లంఘించడం వల్లే ప్రమాదం జరిగిందని రైల్వే బోర్డు ప్రాథమికంగా గుర్తించింది. ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ విఫలమైనప్పుడు అనుసరించాల్సిన నిబంధనలకు ఆయన కట్టుబడి ఉండలేదని పేర్కొంది. 'టీఏ 912' జారీ అయినప్పటికీ ప్రొటోకాల్ ప్రకారంచ




విజేత
మంగళవారం జూన్ 18,2024
హైదరాబాద్

## ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్. ఆదేశానుసారం జిల్లావ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## వర్షాల కోసం చిన్నపిల్లలు కప్పతల్లి ఆటలు



కొండపాకజూన్17 అక్షరవిజేత
కుకునూరు పల్లి మండల కేంద్రంలో బాల బాలికలు సకాలంలో వర్షాలు పడాలని వర్ణ దేవుని వేడుకుంటున్నారు.కొండపాక మండల కేంద్రంలోని కుకునూరు పల్లిలో బాల బాలికలు సోమవారం సకాలంలో వర్షాలు పడాలని, వర్ణదేవుడు కనికరిస్త లేడని మా నాన్న తాతయ్య వాళ్ళు పొలం పనులు ఇంకా మొదలు పెట్టలేదు.పొలం పనులు ఎందుకు మొదలు పెట్టలేదు అని అడగగా, వారి తల్లిదండ్రులు ఇలా అన్నారు. వర్షాకాలం మొదలై నెల రోజులైనా వర్షాలు పడతలేవు బిడ్డ, వర్షాలు పడంది పొలం కాడికి ఎట్లా వెళ్ళేది, వర్షాలు పడితే పొలం కాడికి వెళ్లి పొలం పనులు చేసుకుంటాం అని చెప్పగా వీధిలో ఉన్న వాళ్ళ స్నేహితులతో కలిసి వర్ణదేవుడు కనికరించాలని చెప్పి కప్పతల్లి ఆట ఆడుదామని ఆటలో భాగంగా రోకల్కి కప్పను బట్టతో కట్టి ఇద్దరు పిల్లలు దాన్ని ఎత్తుకొని వాళ్ల భుజాలపై పెట్టుకుని కప్పతల్లి ఆట ఆడుతూ ఇల్లు ఇల్లు తిరుగుతూ కుకునూరుపల్లి మండల కేంద్రంలోని పురవీధుల గుండా తిరుగుతూ వర్ణ దేవుని వేడుకుంటూ వర్షాలు సకాలంలో కురవాలని పిల్లలంతా వేడుకోవడం జరిగింది. పిల్లలు ఆడే ఈ కార్యక్రమాలను అక్కడి గ్రామస్తులు చూస్తూ వాళ్ళు దేవుళ్ళు అని అనుకుంటున్నారు

## చికిత్స పొందుతున్న ఏ ఆర్ కాన్స్టేబుల్ ను పరామర్శించిన జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ శిక్షణ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ గత రాత్రి భోజనానికి వచ్చి తిరిగి విధులకు వెళ్లే క్రమం లో ద్వి చక్ర వాహనం పై నుండి క్రింద పడి వికారాబాద్ పట్టణం లోని ఇషా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఏ ఆర్ హెడ్ కాన్స్టేబుల్ కిషన్ జీని జిల్లా ఎస్పీ పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున ఎల్లప్పుడు తోడుంటాం అని భరోసా కల్పించడం జరిగింది. జిల్లా ఎస్పీ తో పాటుగా ఏ ఆర్ డీఎస్పీ వీరేష్, ఆర్ ఐ డేవిడ్ తదితరులు ఉన్నారు.



## కలెక్టర్ గారు అటెంక్షన్ ప్లీస్..! కబ్జా కోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ కుంటలు..!

**బ్రాహ్మణగూడెం లో 4 కుంటలకు చెందిన 15 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా**

**తాళ్ల చెరువు, నక్కల కుంట, అయ్యవారి కుంట, గుమాసు కుంటలకు భద్రత కరువు**

**అక్షరం ముక్కరాని నిరక్షరాస్యుడు 13 ఎకరాల ప్రభుత్వ కుంటాలను కబ్జా చేసాడు**

**అలుగు మత్తడి కబ్జా చేసిన స్థానిక మాజి ఉప సర్పంచ్ మరియు ఇతరులు**

**నక్కల కుంట అలుగు మత్తడి కబ్జా చేసి అక్రమంగా నిర్మిస్తున్న ఆశ్రమం కొరకు రోడ్డు**

**అధికారులకు సమాచారం ఉన్నా చర్యలకు వెనుకడుగు**

**తూతూ మంత్రంగ ఇరిగేషన్ అధికారుల విచారణ**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
అదొక చిన్న పల్లెటూరు. ఆ ఊళ్ళో అనేక కుంటలు చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి. ఒకరిని చూసి మరొకరు పోటీపడి మరి ప్రభుత్వ భూములను, అలుగు మత్తళ్లను కబ్జా చేసి అనుభవిస్తున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే తిరగబడి బెదిరిస్తున్నారు. ఇంతకి ఇది ఎక్కడో చెప్పలేదు కదూ. హత్నూర మండల కార్యాలయనికి కూత వేటు దూరంలో బ్రాహ్మణగూడెం లొ కొనసాగుతున్న తతంగం ఇది. చూసే వారి కండ్లు బైర్లుగమ్మేల సాగుతున్న ప్రభుత్వ భూమి కబ్జాల తీరు ను చూసి విలేకరుల భృందం ఆశ్చర్యానికి గురి అయ్యింది. అదే గ్రామనికి చెందిన మల్లేష్ గౌడ్ అనె వ్యక్తి తాళ్ల చెరువులో 5 ఎకరాల భూమిని కబ్జా చేసి దర్జాగా వ్యవసాయం చేసుకుంటూన్నాడు. ఇట్టి విషయం ప్రభుత్వ అధికారులకు, గ్రామస్తులకు అందరికి తెలిసిందే జరిగిందనేది కొట్టొచ్చినట్టు కనబడుతోంది. గ్రామానికి అతి సమీపంలో ఉన్న ఈ కుంట ఎవ్వరికి కనబడనట్టు కిమ్మనుకుండా ఉన్నారు. ప్రభుత్వ భూమే కదా అని అందరూ తెలిసి తెలియ నట్టు వ్యవరిస్తున్నారు. ఐతే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని గ్రామాలకు పల్లెప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం మంజూరు చేసింది. అదేవిదంగా ఇక్కడ కూడా మంజూరు కావడం తొ స్థలం ఎక్కడ లేక అప్పటి ఏమ్మార్వో హత్నూర శివారులో ని తాళ్ళ చెరువులో 3 గుంటల స్థలం కేటాయించింది. అది అప్పటికే మల్లేష్ గౌడ్ అనే వ్యక్తి కబ్జా కోరల్లో చిక్కుకొని ఉంది. దాంతో గ్రామస్తులు కావాలనే తన పొలం క్రీడా ప్రాంగణానికి కేటాయించేలా చేశారని తలంచి గ్రామస్తుల పై కోపంతో రగిలిపోయాడు. అదే విషయాన్ని మనసులో పెట్టుకొని మల్లేష్ గౌడ్ అయ్యా గారి కుంట లొ దాదాపు 8 ఎకరాల భూమిని కబ్జా చేసాడు. ప్రతి రోజు రాత్రి పూట ఆ కుంటా కట్ట స్థలాన్ని దున్నుతున్నాడని గ్రామస్తులు విలేకరుల తొ తెలిపారు. చూడ డానికి అమాయకంగా ఉన్న మల్లేష్ గౌడ్ కి అక్షరం ముక్క కూడా చదవ లేడు రాయలేడు అలాంటి వ్యక్తి ఏకంగా 13 ఎకరాల ప్రభుత్వ కుంట లనే కబ్జా చేసాడు. ఇదేమిటని ఆయనను ప్రశ్నించగా అందరు చేస్తున్నారు నేను చేస్తున్నానని సమాధానం చెపుతున్నాడు. ఇక బ్రాహ్మణగూడెం ఊరికి అనుకొని ఉన్న నక్కల కుంట అలుగు లొ అయితె ఒక స్వామీజీ ఆయన నిర్మిస్తున్న ఆశ్రమం కొరకు రోడ్డు వేశాడు. ఆ అలుగు శిఖం భూమి దాదాపు అర ఎకరం భూమి కబ్జాకి గురైంది. ఆశ్రమానికి అనుమతులు లేకుండా నె నిర్మిస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు. అలాగె ఇంకొంచెం ముందుకు వెలితే గుమాసు కుంట పరిస్థితి అంతే ఏకంగా అలుగు వెనక, ముందు భాగంలో కబ్జా దారులు కబ్జా చేసి పొలం అచ్చు కట్టారు. ఇట్టి విషయాన్ని పక్క పొలం రైతులు ప్రశ్నిస్తే వారిని బెదిరుస్తున్నారని వాపోయారు. ఈ కబ్జాలో స్థానిక మాజి ఉపసర్పంచ్ కూడ ఉన్నాడని గ్రామస్తులు తెలిపారు. ఇన్ని కబ్జాలు జరుగుతున్న స్థానికులు కొంత మంది తప్ప మిగతా రాజకీయ నాయకులు కాని ప్రభుత్వ అధికారులు కానీ కిమ్మనుకుండా ఉండటం విశేషం. ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ కబ్జాలకు గురి అవుతున్న ప్రభుత్వ భూములను, కుంటలను, చెరువులను రక్షించాలని గ్రామస్తులు కొరోతున్నారు. ఈ కుంటల కబ్జా గురించి ఇరిగేషన్ ఏఈ భూపుత్రని వివరణకోరగా ఆమె తల తోక లేని సమాధానం ఇచ్చింది. వివరణ అడిగిన విలేఖరి నే తనకు దరఖాస్తు ఇవ్వమని అడిగింది లేదా గ్రామస్తుల తోటి దరఖాస్తు ఇప్పిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఆమె కి ఇట్టి విషయమై గ్రామస్తులు ముందే ఫోను ద్వారా సమాచారం ఇస్తే తూతూ మంత్రంగా ఇద్దరి సిబ్బందిని పంపించి మమా అనిపించింది. గ్రామ కార్యదర్శి రఘును వివరణ కోరగా ఆయన ఉన్నతాది కారులకు సమాచారం ఇచ్చామని, ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించామని అన్నారు. ఆశ్రమం కొరకు కూడ ఎలాంటి అనుమతులు పొందక పోగా నక్కవాగు అలుగు నుండి అక్రమంగా రోడ్డు ను ఏర్పాటు చేసుకున్నారని ఆయన వివరించారు.

## ఘనంగా బక్రీద్ పండగ



అక్షర విజేత కృష్ణ
కృష్ణా మండలకేంద్రంలోని గ్రామాలలో ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించుకున్నారు ముస్లిం సోదరులు ఒకరినొకరు అలిగినం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు త్యాగాల ప్రతీక బక్రీద్ పండుగని మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని మేము ప్రార్థన చేశామని తెలిపారు గ్రామాలలో పోలీస్ సిబంది ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రతిష్ట బందొబస్తూ నిర్వహించారని తెలిపారు

## కాగజ్ నగర్లో పులిపిల్లలతో పెద్దపులి సంచారం కలకలం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలో పెద్దపులి తన పిల్లలతో కలిసిసంచారం చేయడం కలకలం రేపింది. కాగజ్ నగర్ మండల సమీపంలోని గోంది అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. పిల్లలతో కలిసి స్థావరం ఏర్పాటు చేసుకునిసమీప ప్రాంతాల్లో సంచరిస్తుందన్నారు. దీంతో సమీప మండలాల ప్రజలు భయభాంతులకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు భద్రత చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రామానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు హాజరయ్యారు. చైర్మన్ గా సిద్ధల దేవయ్య, వైస్ చైర్మన్ గా వార్ల తిరుపతితో పాటుమరో 11 మంది ప్రమాణ స్వీకారం చేశారు. వీరిచే మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

## ఈద్గా వద్ద ముస్లీం సోదరులను కలిసిన కాంగ్రెస్నాయకులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
బక్రీద్ పర్వదినాన ముస్లిం సోదరులకు సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బక్రీద్ పర్వదినాన కాగజ్ నగర్ పట్టణంలో స్థానిక ఈద్గాకాలనీలో ముస్లిం కమిటీ ఈద్గా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం కుల పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS

మంగళవారం జూన్ 18,2024

హైదరాబాద్

SUBSCRIBE ENABLE NOTIFICATION





# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన శివలింగం



అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్ )
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం మునిగడప గ్రామని కి చెందిన బిఆర్ఎస్ నాయకుడు శివలింగం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్కుక్ మండలం ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శివలింగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగిందని అన్నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలా అయితే ఉన్నారో ఇప్పుడు కూడా అదే ప్రేమ అభిమానం ఉన్న తెలంగాణ అధినేత కేసిఆర్ కు రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

# సిద్ధిపేట డిగ్రీ కళాశాలలో మరో రెండు కోర్సులు హరీశ్ రావు



అక్షర విజేత సిద్ధిపేట
సిద్ధిపేటలోని ప్రభుత్వ ఆటానమస్ డిగ్రీ కళాశాలలో రెండు పీజీ కోర్సులు, అదేవిదంగా మిట్టపల్లి మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఓ పీజీ కోర్సు ప్రారంభమైనట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. సోమవారం మాట్లాడుతూ.. సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పటికే 10 కోర్సులతో పీజీ తరగతులు నడుస్తున్నాయని.. కొత్తగా మరో రెండు కోర్సులు ప్రారంభం కావడం సంతోషకరమన్నారు.

# బనగానపల్లె నియోజకవర్గం లో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు,



అక్షర విజేత బనగానపల్లె,
బనగానపల్లె పట్టణం ఘనంగా బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఫ్తి సయ్యద్ అబ్దుల్ హుసేన్ ఖాద్రి మాట్లాడుతూ అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్. ఇస్లాం క్యాలెండర్‌లోని బక్రీద్ మాసంలో 11వ రోజున ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీ. సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనవాళిని జాగృతపరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ భూమండలానికి 80వేల మంది ప్రవక్తల్ని పంపినట్లు ముస్లింల ఆరాధ్యగ్రంథం దివ్యఖురాన్ చెబుతోందని అన్నారు.ఈ క్రమంలోనే హజరత్ ఇబ్రహీం, ఆయన సతీమణి హాజీరాలకు వారి వృద్యాపంలో అల్లాహ్ వారికి సంతానప్రాప్తి కలిగించారు. లేక లేక జన్మనిచ్చిన తమ కుమారుడు ఇస్మాయిల్ ను వృద్ధా దంపతులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తరుణంలో ఒకరోజు రాత్రి ఇబ్రహీం తమ కుమారుడు ఇస్మాయిల్ ను అల్లాహ్ పేరా బలిదానం ఇదిచేస్తున్నట్లు కలగంటారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈద్గా వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆయా.... ఈద్గా లలో ఘనంగా నిర్వహించిన బక్రీద్ ప్రార్థనలు..



అక్షర విజేత జవహర్ నగర్ కాప్రా
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా, కాప్రా మండల స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో గల ఆయా.. ఈద్గా లలో బక్రీద్ ఈదుల్ జూహ ప్రార్థన లు ప్రశాంతంగా జరిగాయి. సోమవారం రోజున వెంకటేశ్వర కాలనీలోని పాత ఈద్గా లో ఇమామ్ ఎండి సాబేర్. మరియు ఎండి. ముజాహ్డ్ ఆలం, వికలాంగుల కాలనీలోని నయా ఈద్గా లో, ముఫ్తీ జావేద్ మౌలానా మరియు సుల్తాన్ మౌలానా, అంబేద్కర్ నగర్ ఈద్గా లో, హాపిజ్ ఎండి, ముఫ్తీ సర్వర్ సాబ్ , మల్కారం ఈద్గాలో ఇమామ్ షైబాజ్ ఆలం, ఫరానగర్ ఈద్గా లో, ఇమామ్ ఎండి సాబిర్, అరుంధతి నగర్ ఈద్గా లో ఇమామ్ మాషక్ హుక్ జమ, వైయస్సార్ నగర్ డంపింగ్ యాడ్ ఈద్గా లో, హాఫిజ్ ఇమామ్ ముర్తుజా ఆలం సబ్,... సమక్షంలో ప్రార్థనలు జరిగాయి. ఈ పై కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు, ఎండి పాషామియా కార్యదర్శి అల్లా, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించడం జరిగింది, హకీమ్ ఖాన్ సాబ్, షేక్ అహమద్, షేక్ షఫీ, ఎండి వహీద్, మౌలానా ఖాద్రి, మౌలానా, షేక్ ఇస్మాయిల్, షేక్ హబీబ్, టీ మస్తాన్, ఉమర్ దరాస్, సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, అఫ్జల్ ఖాన్, సయ్యద్, అఫ్జల్, అఖ్తర్, ఎండి. ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, అహ్మద్ , ర్ ఎం పి డాక్టర్ యూసుఫ్, ఎండి మోయిన్, ఎండి కలీం, ఎండి నూరుద్దీన్ ఫారూఖ్, ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఎండి కరమ్ ఖాన్, హసన్, ఎండి జావీద్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగిసినందుకు పూర్తి స్థాయిలో సహకరించిన పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది, అభినందనలతో కార్యదర్శి కాలేష .

# ఆరెండ్ల చిన్నారి పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని ఉరి తీయాలి

### బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ కుమార్



అక్షర విజేత,చొప్పదండి:
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో వలస కార్మికుల దంపతుల కూతురు ఆరేండ్ల చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని చొప్పదండికి చెందిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూపా శ్యాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా చిన్నారులపై, మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలు రోజుకి ఎక్కడో చోట జరుగుతూనే ఉన్నాయి అన్నారు. కామంతో కళ్లు మూసుకుపోయి వయసుతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడడమే కాకుండా హత్య చేయడం అత్యంత బాధాకరమని చిన్న పిల్లలపై ఇలా చేసేవారిని ఉరితీయాలని అప్పుడే తప్పు చేయాలకునే వానికి భయం ఉంటుందని,ఇలాంటి సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత్త వహించాలని,ఆచిన్నారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, చిన్నారి కుటుంబానికి బీసీ సంక్షేమ మహిళా సంఘం పక్షాన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# ప్రజలందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించాలి

### -మంత్రులు కొండా సురేఖ, సీతక్క

### -బంధన్ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రులు



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
పేదలందరికి వైద్యులు వ్యాపార దృష్టితో కాకుండ సేవా దృక్పధంతో వైద్యం అందించేందుకు ముందుకు రావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రామీణాభివృద్ధి, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి సీతక్కలు అన్నారు. సోమవారం హనుమకొండ పద్మాక్షి గుట్ట వైపు వెళ్లే దారిలో ఏర్పాటు చేసిన బంధన్ ఆసుపత్రిని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉన్నత చదువులు చదువుకుని విదేశాలకు వెళ్లకుండా స్వంత ప్రాంతంలో ఉన్నత వర్గాలతో పాటు పేదలకు వైద్యం అందించాలన్న ఆశయంతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అందరికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశం చేసిన విధంగా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ వైద్యం అందించి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెళ్లే అవకాశం లేకుండా వైద్యం అందించాలని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ దాస్. డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు, డాక్టర్ పోలా నటరాజ్. డాక్టర్ సుధాకర్. డాక్టర్ ఉదయ్ సింగ్. డాక్టర్ తిరుపతి రెడ్డి డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, డాక్టర్ కాళిప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లక్ష్మణ్, శ్రీవాని, నవీన్ రెడ్డి, ప్రియదర్శిని రెడ్డి, రమేష్ గౌడ్. జయశ్రీ గౌడ్, త్రినాధ్ గౌడ్, మౌన గౌడ్ లను మంత్రులు ఘనంగా సత్కరించారు.

# ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ ఘనంగా జరుపుకున్నారు

### చారకొండ,జూపల్లి,గోకారం గ్రామాలలో



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలంలోని గ్రామాలలో సోమవారం బక్రీద్ ఈద్-ఉల్ ఆదా పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతిక అయినా బక్రీద్,దయ,భక్తికి విశ్వాసంగా ముస్లిం సోదరులందరూ మత పెద్దలతో కలిసి ఒకరికి ఒకరు అలాయి బలై తీసుకొని పండుగను పవిత్రంగా జరుపుకున్నారు.ముస్లిం సోదరులకు అల్లా అనుగ్రహం మహమ్మద్ ప్రవక్త ఆస్తులతో సుఖశాంతులతో మెలగాలని రాజకీయ పార్టీల నాయకులు,పెద్దలు,వివిధ గ్రామాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డోలారోహణ,పుట్టుశారి కార్యములలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు





అక్షర విజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన కేసిరెడ్డి మాధవరెడ్డి ఆహ్వానం మేరకు కొప్పునూరు గ్రామంలో వారి ఇంటిదగ్గర జరిగిన వారి కుమారుడు కేసిరెడ్డి రమేష్ రెడ్డి కూతురు డోలారోహన వేడుకలలో పాల్గొని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించిన్నారు.మరియు కోప్పునూర్ గ్రామానికి చెందిన సిద్దేశ్వరం గోద రాణి శ్రీనివాస్ దంపతుల ఆహ్వానం మేరకు వారి కూతురు వైశాలి పుట్టుశారి కార్యములలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రివర్యులు జూపల్లి అనుచరులు,జంగ బిచుపల్లి యాదవ్,పసుపుల రంజిత్ కుమార్,బడికెల బాలు యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న,చంద్ పాషా,తగరం నాని,వడ్డెమాన్ సురేష్,అగ్గన్నగారి పురేందర్ రెడ్డి,వెంకటస్వామి యాదవ్,తలారి సాంబా,లెంకపల్లి చెన్నయ్య,తలారి కురుమయ్య,బూర్గుల మధు,పాలెం సత్యనారాయణ,మాచుపల్లి చెన్నయ్య,గడ్డం పక్కిరయ్య,గోద బిస్మా,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

### రాయల నాగేశ్వరరావు
### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



అక్షర విజేత నేలకొండపల్లి
దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని లిరాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులుందరికి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపినారు.






## శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
ఆలయానికి చెందిన అతిథి గృహాల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ భక్తులకి ఇబ్బంది కలిగిస్తున్నారు
వసతి గదుల పరిమితి చాలా తక్కువగా ఉన్నప్పటికీ ఉన్న గదులలో కూడా కొన్ని నిర్వహణ లోపాల వల్ల అద్వాన స్థితిలో ఉండడం సక్రమంగా ఉన్న కొన్ని గదులను కొందరు రిజర్వ్ చేసుకోవడంతో ఆలయానికి వచ్చే భక్తులు అవస్థలు పడుతున్నారు.
జ్ఞాన ప్రసున్నాంబ సదన్ క్రింది భాగంలో ఉన్న 7 గదులను భక్తులకు అద్దెకు ఇవ్వడం లేదు అంతే కాకుండా ఎనిమిదో నంబర్ గదిని కూడా అద్దెకు ఇవ్వడం లేదు గతంలో ఈవో గా పని చేసి బదిలీ అయిన కె.వి సాగర్ బాబు 19 నెలల పాటు అతిథి గృహంలో నివసించేవారు ప్రస్తుతం ఈఈ నూకరత్నం సుమారు 10 నెలలుగా 8 నెంబర్ గదిలో నివసిస్తున్నారు భక్తులకు అద్దెకు ఇస్తే ఆలయానికి ఆదాయం వస్తుంది అధికారులుగా వస్తున్న ప్రతి ఒక్కరు వెలకి వెలు జీతాలు తీసుకుంటూ ఇలా సంవత్సరాల తరబడి అతిథి గృహాల్లో తిష్ట వేస్తే ఆదాయం కథ ఆ పరమేశ్వరుడు ఎరుగు

## దేవరకొండ ఆటో డ్రైవరకు ఆర్థిక సహాయం



అక్షరవిజేత, దేవరకొండ టౌన్
దేవరకొండలో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ నుంచి ప్రజలకు ఆర్థిక సహాయంతో పాటు ఒక మొక్కను ఇచ్చి వారితో నాటించడం జరిగినది. బక్రీద్ సందర్భంగా గత ఎనిమిది నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్న దేవరకొండకు చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్ రషీదికి రూ. 13,000 రూపాయలు మరియు 25 కేజీల బియ్యం నిత్యావసరాలు వస్తువులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన ఫారెస్ట్ అధికారులు



అక్షర విజేత ఎర్రుపాలెం:
మధిర నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పలు పర్యట కేంద్రాలు,చెరువులను గురించి ఉప ముఖ్యమంత్రి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని బట్టి విక్రమార్క ఆదేశించటంతో ఆ సందర్భంగా వారిని కలిసినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఎర్రుపాలెం మండలంలోని పలు చెరువులు ఇందిరమ్మ చెరువు ప్రాంతాన్ని, జమలాపురం దేవస్థానం ప్రాంతంలోని అర్బన్ పార్కు, అదేవిధంగా గుబ్బలమ్మ తల్లి పర్యాటక ప్రాంతాలను గురించి చర్చించామన్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల్లో కూలీలకు ఉపాధిని కల్పించటమే ధ్యేయంగా ప్రణాళికలను రూపొందించినట్లు చెప్పారు కార్యక్రమంలో డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఖమ్మం, ఎఫ్ డి ఓ మంజుల, ఎఫ్ ఆర్ వో విజయలక్ష్మి పాల్గొన్నారు

## ఘనంగా భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ పట్టణంలోని ముస్లిం సోదరులు పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్నటువంటి ఈద్గా నందు త్యాగానికి ప్రతీక అయినటువంటి ఈద్ ఉల్ హాజా (బక్రీద్ ) పండుగని రామకృష్ణాపూర్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది.ముందుగా బిలాల్ మజీద్ హాఫిజ్ అబ్దుల్ అజీజ్ బక్రీద్ పండగ యొక్క గొప్పతనాన్ని మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గాలను ముస్లిం సోదరులకు వివరించడం జరిగింది. ఆ తర్వాత మదీనా మజీద్ ఇమామ్ అక్బార్ అలీ నమాజ్ చదివించి ప్రార్థన లు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు అబ్దుల్ అజీజ్, యాకుబ్ అలీ, అక్బర్ అలీ, డాక్టర్ సలీం, బియబాని మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని అందరూ సోదర భావంతో కలిసి మెలసి పండగలను జరుపుకుంటూ సుఖ సంతోషాలతో జీవితం గడపాలని మహమ్మద్ ప్రవక్త సూచించిన బాటలో నడవాలని ఇరుగుపొరుగు వారిని ప్రేమిస్తూ వారి యొక్క కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని ద్వేషాలు లేకుండా మెదలాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం. విద్యాసాగర్ రెడ్డి, గోపు రాజం, సత్యపాల్, కౌన్సిలర్ పోగుల మల్లయ్య, ఈదుగా వద్దకు వచ్చి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుక ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

అక్షర విజేత గద్వాల బ్యూరో:



గద్వాల జిల్లా కేంద్రంలోని బక్రీద్ పండుగ సందర్భంగా గోనుపాడు గ్రామంలో గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులను అలింగనంచేసుకుని ఈద్ ముభారక్ తెలియజేశారు. 5 లక్షల రూపాయలు ఈద్గా అభివృద్ధికి ప్రకటించి.గోనుపాడు గ్రామంలో ఈద్గా ఎమ్మెల్యే కి అవ్వ ఆత్మీయంగా పలకరించే తవాలతో సన్మానించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముస్లిం సోదరీ సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు ... త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. మైనార్టీ సోదరుల దశాబ్దాల కల ఈద్గా నిర్మాణం కెసిఆర్ నాయకత్వంలో పూర్తి చేసుకోవడం జరిగినది అని తెలిపారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసే, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు, రామకృష్ణ శెట్టి, జిల్లా సర్పంచులు మాజీ అధ్యక్షుడు మాజీద్, గట్టు మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్,నవీన్ రెడ్డి, వంట భాస్కర్, కురుమన్న , నర్సింహులు , విజయ్, గంట రమేష్, మధు, సీతారాముల , దేవన్న,గాంధీ, మన్యం, ప్రవీణ్ , వీరేష్, మహేష్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గౌరిశెట్టి కనకలక్ష్మీకి ఘన నివాళులు

**-ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న జర్నలిస్ట్ యూనియన్ సంఘం నాయకులు**



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమేట్ల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ నానమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆమె దశదినకర్మను సోమవారం కుటుంబ సభ్యులు వారి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి మంగళపల్లి శ్రీనివాస్ లు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
శ్రీకాళహస్తి లోని పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిల.మునిచందు ఆధ్వర్యంలో హాలిడే ఇప్పించడం జరిగింది మునిచందు మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా గవర్నమెంట్ హాలిడే అయినప్పటికీ శ్రీకాళహస్తిలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా అధికారులను సైతం వాళ్ల గుప్పెట్లో పెట్టుకొని విద్య హక్కు చట్టాలను ప్రభుత్వ విధులను నిబంధనలను సైతం లెక్కచేయకుండా కళాశాల నడుపుతున్నారు చైతన్య, నారాయణ వంటి కార్పొరేట్ పాఠశాలలే కాకుండా విద్యా జ్యోతి ,ఎంజీఎం, వాణి విద్యా మందిర్, వివేకానంద, వంటి పాఠశాలలు సైతం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలు జరపడం విద్యాశాఖ అధికారులు దీనిపై ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరం స్థానిక ఎంఈఓ గారు స్పందించి ఇటువంటి సంఘటనలు మరొకసారి జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని నోటీసులు జారీ చేయాలని కోరేరు లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అభి ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్ శివ ఉదయ్ సురేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూ● 18,2024

## శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్





అక్షర విజేత దేవరకొండ రూరల్ :–
చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామ శివారులో శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని,వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, వైస్ ఎంపిపి యాది గౌడ్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి, ఎక్స్ జెడ్పిటి సి హరి నాయక్,మండల ప్రజా ప్రతినిధులు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ లో జరిగిన సంఘటన లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు తీవ్రంగా ఖండించారు.



అక్షయ విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం మెదక్ లో మొన్న జరిగిన సంఘటన లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు తీవ్రంగా ఖండించారు.సుప్రభాత రావు స్వగృహంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెదక్ లో జరిగిన సంఘటన లను కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూహింసను,దౌర్జన్యాలను, ఎప్పుడు సహించదని తెలిపారు,ఎవరు తప్పు చేసిన పోలీసులుసమగ్రంగా,నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటారని అన్నారు. మెదక్ ప్రజలు శంతీయుతంగా,కలసి,మెలసి, గతంలో వలనే జీవించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరారు,ఇక పంజా విజయ్ కుమార్ ,మైనంపల్లి హన్మంతరావు,రోహిత్ రావు మెదక్ యం యల్ ఏ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు, సేవా కార్యక్రమాలు చేయడం తప్ప వేరే వ్యాపకం లేని మైనంపల్లి కుటంబం పై చేసిన వ్యాఖ్యలనుఉపసంహరించుకుని, బహిరంగ క్షమపణ చెప్పాలని, డిమాండ్ చేశారు, ఈ ప్రెస్ మీట్ లో దేమే యాదగిరి,పోచమ్మల అశ్విని, దోమకొండ యాదగిరి, అల్లాడి వెంకట్, కుమార్ సాగర్, మాజీ సర్పంచ్ శివ, ఎన్ ఎస్ యు ఐ శివ,చింతల స్వామి, బైరం శంకర్, చాకలి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# అదుపు తప్పిన స్కార్పియో వాహనం.

## తృటిలో తప్పిన ప్రమాదం.

అక్షర విజేత. రామయంపేట



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులోని పకీర్ సాబుల గుట్ట వద్ద కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. స్కార్పియో వాహనం కాళీ బూడిదయింది. కారు నెంబర్ టీఎస్ 35 ఈ 98 99 స్కార్పియో కారు ధ్వంసం అయిపోయింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మానెగండ్ల రామకృష్ణయ్య కు చెందిన స్కార్పియో కారు అదుపుతప్పి రోడ్ కిందకి జ్యూస్ కి వెళ్ళింది. ఈ ఈ ప్రమాదంలో డీజిల్ ట్యాంక్ పగిలిపోయి ఒక్కసారిగా మంటలు చెలరేగి వాహనం పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ శివ చాకచక్యంగా ఇలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణయ్య చెల్లెలు ఏడుపాయల వనదుర్గ మాత వద్ద ముక్కు తీర్చుకోవడం కోసం రామకృష్ణయ్య కారులో కాట్రియా ల నుండి కుటుంబ సభ్యులతో ఏడుపాయలకు వెళ్లారు. అక్కడ అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ముక్కులు తీర్చుకున్నారు. భోజనం అనంతరం తిరిగి రామాయంపేట మండలం కాట్రియాల తన చెల్లెలు ఇంటికి కారులో వచ్చి వారిని ఇంటి వద్ద దింపివేసినట్లు తెలిపారు. కార్యాల నుండి రామకృష్ణయ్య కారులో రామాయంపేట వైపు బయలుదేరాడు. తన స్వగ్రామం ఝాన్సీ లింగాపూర్ వెళ్తానని అనగానే డ్రైవర్ అక్కన్నపేట గేటు వద్ద కారును ఆపి మరో కారులో రామకృష్ణయ్యను ఝాన్సీ లింగాపూర్ పంపించారు. ఆయన కూతురు రామాయంపేట ఇంటి వద్ద దింపి వస్తానని కారు డ్రైవర్ శివ కార్లు తీసుకొని వెళ్ళాడు. అక్కడ వారి కూతురుని దింపి తిరిగి వస్తుండగా ఫకీర్ సాబుల గుట్ట వద్దకు రాగానే ఒక్కసారిగా కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. అనంతరం కింద పడిపోయింది. అప్పటికే కూలెంట్, డీజిల్ ట్యాంక్ రెండు పగిలిపోవడంతో మెంటలు చెల్లెలిగాయి. అక్కడికి చేరుకున్న అక్కన్నపేట గ్రామస్తులతో పాటు రోడ్డుపై వెళ్లే ఇతర గ్రామస్తులు కారులో ఇరుక్కున్న శివను వెంటనే బయటకు తీశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది.

# డి. ఆర్.అకాడమీ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్.

అక్షర విజేత, కొండమల్లేపల్లి.
కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డి.ఆర్. అకాడమీ కళాశాలను ప్రారంభించి,కళాశాల యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే ను కళాశాల యజమాన్యం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి కళాశాలలో బోధించే లెక్చరర్స్ కళాశాల యజమాన్యాన్నికి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా బోధన విధానంలో ముందుకు సాగాలని సూచించారు.అంతే కాకుండా ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహించి విద్యతో పాటు విజ్ఞానం పెంపొందించే విధంగా బోధన పరిజ్ఞానం కలిగిన అధ్యాపకులను నియమించుకోవాలని యాజమాన్యానికి సూచించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,పి ఎ సి స్ డా.దూదిపాల వేణుధర్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్,మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, జాలె నర్సింహా రెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్,మాజీ సర్పంచ్లు కుంభం శ్రీనివాస్ గౌడ్, మాడ్గుల యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా హిందూ ముస్లిం భాయి భాయిగా ఉండాలి.

**మెదక్ లో జరిగిన సంఘటన దురదృష్టకరం.**

**1000 సంవత్సరాలుగా కలుస్తున్న జాతుల మధ్య ఇలాంటి సంఘటనలు సహించరానిది.**

**టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్.**



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేట మండలం మెదక్ పట్టణంలో జరిగిన రెండు వర్గాల ఘర్షణ గత వెయ్యి సంవత్సరాలుగా కలిసివుంటున్న జాతుల మధ్య ఇలాంటి సంఘటనలు సహించరానివని పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు. రామయంపేట్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖల సమావేశంలో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా దేశ సమగ్రతను చెడగొడతాయన్నారు. దీనికి బాధ్యులు ఎవరైనా తప్పు ఎవరు చేసినా వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు. శాంతి సప్రజలందరూ కాపాడవలసి ఉందన్నారు తప్పు చేసిన ఎవరినైనా తగిన విధంగా శిక్షించడం జరుగుతుందన్నారు తప్పు చేసిన వారిని శిక్షించడంలో ఎలాంటి పక్షపాతం కూడా చూపించేది లేదని చట్టం తన పని తాను చేసుకోబోతుందని చట్టం దృష్టిలో అందరూ ఆయన అన్నారు. తప్పు చేసిన చట్ట ప్రకారం గుర్తించి శిక్షించడం జరుగుతుందని ప్రజలందరూ సామరస్యంగా ఉండాలని ఆయన కోరారు కోనాపూర్ సొసైటీ సభ్యుడు సిద్ధ రాములు జిల్లా సేవల అధ్యక్షుడు జహీరుద్దీన్ ఎంపీటీసీ నాగులు బైరం కుమార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి



కొండపాక జూన్17అక్షరవిజేత
కుకునూరుపల్లి మండల పరిధిలోని ముద్దాపూర్ గ్రామానికి చెందిన బాలరాజు పాడి ఆవులు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి బావి వద్ద చెట్టు సమీపంలో ఉంచిన ఆవులు పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాయని బాలరాజు కన్నీరు మున్నీరయ్యారు.ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా హిందూ ముస్లిం భాయి భాయిగా ఉండాలి.

# రామయంపేట స్వచ్ఛందంగా బంద్



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామయంపేటలో స్వచ్ఛంద బంద్ కొనసాగుతుంది .మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన అల్లర్ల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ , గో రక్షణ సమితి కార్యకర్తల అరెస్టును నిరసిస్తూ నేడు విశ్వహిందూ పరిషత్ జిల్లా బంద్ కు పిలుపునిచ్చింది. ఈ నే పద్యంలో ఉదయం నుండే వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బందులో పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు గ్రామంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా గోవులను రక్షించడం కోసం సుప్రీంకోర్టు తీర్పునిచ్చినప్పటికీ మెదక్ జిల్లా కేంద్రంలో గోవధ చేస్తున్నారంటూ పోలీసులకు సమాచారం ఇచ్చిన అడ్డుకోలేదని వారిని అక్రమంగా అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి నాయకులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లోని సౌభాగ్యపురం కాలనీ శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయం లో జరుగుతున్న బ్రహ్మోస్తవాలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ మరియు కాలనీ కమిటీ సబితమ్మ ను శాలువాతో సత్కరించి స్వామి వారి ప్రసాదం అందచేశారు,ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కు చెందిన నాయకులు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.



/






## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్రంలో నూతనంగా బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన గంగాపురం కిషన్ రెడ్డిని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, న్యూఢిల్లీ శాస్త్రిభవాన్ లో బొగ్గు అండ్ గనుల శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణ నుండి నూతనంగా నిబద్దతో పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తే పార్టీ గుర్తిస్తుందనడానికి కిషన్ రెడ్డి నిదర్శనమని, గతంలో కేంద్ర హెూం సహాయమంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా, రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, మోదీ 3.0 లో తెలంగాణ నుండి ఇద్దరికీ అవకాశం కల్పించినందుకు మోదీకి, పార్టీ పెద్దలకు ప్రతేక ధన్యవాదములు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్

**-ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**-ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు**





అక్షర విజేత, నిజామాబాద్ సిటి : త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అల్లా తమను చల్లగా చూస్తాడు అని విశ్వసిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం నుంచి ముస్లింలు నూతన వస్త్రాలను ధరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు ఖురాన్ ను పఠించి అల్లా పేరిట గొర్రెలను బలిదానం ఇచ్చారు. ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా ఒకరినొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలు రంజాన్ పండుగ తర్వాత బక్రీద్ కు రెండో ప్రాధాన్యత ఇస్తారు. ముస్లిం సోదరులు ఈద్గాలో నమాజ్ నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రధాన వీధులు అయిన బర్కత్ పుర ఖిల్లా రోడ్డు ఆజం రోడ్ గోల్ హనుమాన్ శాంతినగర్ ప్రాంతాల్లో మసీదులు ఈద్గాలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ధనికులు పేదలు అనే తారతమ్యం లేకుండా సమాజంలో అందరూ ఒకటే అనే భావన కలగాలని మత పెద్దలు బోధించారు. అంతా ఒకటే అనే భావన ప్రేమాభిమానాలు సమైక్యత సామరస్యాలు నెలకొల్పడంలో పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు మనిషి జీవితంలో కనీసం ఒక్కసారైనా హజ్ యాత్ర వెళ్ళాలనేది ఇస్లాంలో నిబంధనఅని తెలిపారు .ఆర్థిక స్తోమత గల ప్రతి ఒక్కరూ పేదలకు దానధర్మాలు చేయాలని సూచించారు. ముస్లింలు కొత్త దుస్తులు ధరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చనిపోయిన వారికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బక్రీద్ పండుగలో మరొక ముఖ్యమైనది ఇబ్రహీం ను స్మరిస్తూ గొర్రెపోతు బలిదానం ఇచ్చారు. బలిదాన్ నుంచి గొర్రె పోతుల లో ఒక భాగాన్ని పేదవారికి దానం చేశారు. బలిదానం ఇచ్చేందుకు సిద్ధమైన ఇబ్రహీం ఇస్మాయిల్ ను తలుచుకుంటూ పాయసం బిర్యానీ ప్యాకెట్ లు దుస్తులు నిత్యావసర సరుకులను ముస్లిం పేదవారికి దానం చేశారు. నగరంలో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

# గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం గర్వకారణం

## - సెంటర్ హెడ్ స్వామి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె ప్రక్రియలు, గుండె శస్త్రచికిత్సలు 10000ంకు పైగా విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణమని ఆసుపత్రి ఇంచార్జి స్వామి అన్నారు. సోమవారం ఎల్లమ్మ గుట్టలోని మెడికవర్ ఆసుపత్రిలో గుండె వైద్య నిపుణులు సదానంద రెడ్డి, సందీప్ రావు, సంజయ్ కుమార్, అవీన్ సనర్, వను లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సదానంద రెడ్డి మాట్లాడుతూ మారుతున్నా జీవనశైలితో ఇప్పుడు వృద్ధులతో పాటు యువత కూడా గుండె సమస్యలతో బాధపడుతున్నారు. చాలా చిన్న వయసులోనే హార్ట్ అటాక్ తో చనిపోయే వారు ఇటీవల ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇలాంటి హార్ట్ అటాక్ సరిగ్గా గుర్తిస్తే వీలైనంత త్వరగా వైద్యసహాయం అందేలా జాగ్రత్త పడవచ్చు. తద్వారా మరణాలనూ నివారించవచ్చు అని అన్నారు. కుటుంబ చరిత్రలో గుండె జబ్బులుండటమూ గుండెపోటుకు దారితీసే అంశమే అని అన్నారు. దాదాపు 25 శాతంమందిలో ఈ ఫ్యామిలీ హిస్టరీయే గుండెపోటుకు ఓ కారణమని ఆహారాల్లో ఎక్కువగా వాడుతున్న ఉప్పు, కొవ్వు పదార్థాలు (ట్రాన్స్ ఫ్యాట్స్) రక్తనాళాల్లో కొవ్వులు చేరేలా, సన్నబడేలా చేస్తున్నాయన్నారు. యువతలో శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడమూ ఓ ప్రధాన ముప్పే. వ్యాయామం చేసేవారు కూడా కొవ్వు కరిగేలా చేసుకోవడం కంటే కండరాల నిర్మాణం, మంచి ఆకృతిపైనే ఆసక్తి చూపుతున్నారు, కానీ వాకింగ్, జాగింగ్ వంటి ఏరోబిక్సు ప్రాధాన్యమివ్వడం లేదన్నారు. వ్యాయామం విషయంలో శరీరానికి తీవ్రమైన శ్రమ కలిగేలా చేయడం కంటే శ్రమలేని వ్యాయామాలే మంచివన్న కీలక అంశాన్నీ విస్మరిస్తున్నారని అన్నారు. యువతలో ఎక్కువ చాలా ఎక్కువ గంటల పాటు, అందునా రాత్రుళ్లు నిద్రలేకుండా పనిచేసే వృత్తులో ఉండటం బాగా పెరిగిందని, దాంతోపాటు తీవ్రమైన శారీరక, మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం కూడా ఇవన్నీ గుండెపోటుకు దారితీసే అంశాలేనని అన్నారు. ఆసుపత్రి ఇంచార్జ్ స్వామి మాట్లాడుతూ గుండె జబ్బుతో బాధపడే ఎంతో మంది మెడికవర్ హాస్పటల్ నిజామాబాద్ లో చికిత్స తీసుకుని తిరిగి పూర్తి ఆరోగ్య వంతులుగా మారడం గొప్ప విషయమని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం చాలా గర్వకారణమని మెడికవర్ నిజామాబాద్ కార్డియాలజీ అండ్ గుండె శస్త్రచికిత్స వైద్యు నిపుణులును కొనియాడారు. గుండె సమస్యలను ఖచ్చితత్వంతో గుర్తించడం, వ్యాధి ఏ స్థాయిలో ఉందో తెలిపే గుండె పరీక్షలు, అత్యాధునిక సదుపాయాలు, అనుభజ్ఞులైన డాక్టర్స్ తో గుండె శస్త్రచికిత్సలను నిజామాబాద్ లో నిర్వహిస్తున్న ఏకైక హాస్పిటల్స్ మెడికవర్ హాస్పిటల్స్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పటల్ డీఎంఎస్ డాక్టర్ యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.

## బొర్రా వీరస్వామి మనుమని నూతన వస్త్రాల ఫంక్షన్ కు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు





అక్షర విజేత దండమూడి

చిలకలూరిపేట రూరల్ మండలం,దండమూడి గ్రామం,శ్రీ షిరిడి సాయిబాబా కళ్యాణ మండపం న%శీ%దు బొర్రా వీరాస్వామి మనుమని నూతన వస్త్ర ఫంక్షన్ కు విచ్చేసి ఆశీర్వదించిన చిలకలూరిపేట శాసన సభ్యులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు

# చెత్త పన్ను నుంచి ప్రజలకు విముక్తి

**రూ.వందల కోట్లతో రుషికొండలో వైఎస్ జగన్ రహస్య రాజమహల్**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట

ప్రజలు అనుభవిస్తున్న అనేక కష్టాల నుంచి విముక్తి లభించందని, నిరంకుశ పాలన పోయి ప్రజా సంక్షేమ కూటమి పాలన వచ్చిందని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసీసీ పాలనలో ప్రజాసంక్షేమాన్ని మరచి పన్నులు విధించారని వెల్లడించారు. కూటమి పాలనలలో చెత్తపన్ను భారం నుంచి పట్టణాల ప్రజలకు విముక్తి లభించిందని తెలిపారు.వైసీపీ పాలనలో గతంలో ఎన్నడూలేని విధంగా చెత్తపన్నును అమల్లోకి తెచ్చి నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపారని, పౌరసేవలకు చెత్తపన్ను ముడిపెట్టి చాలాచోట్ల నిర్భందంగా వసూళ్లు చేశారని వెల్లడించారు. చివరకు సామాజిక భద్రతా పింఛన్లతోపాటు ప్రభుత్వ పథకాల లబ్ధికి చెత్తపన్నును ముడిపెట్టి వసూలు చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్తపన్ను భారం నుంచి శాశ్వతంగా విముక్తి కలిగిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని ఈ మేరకు పురపాలక సంఘాల కమిషనర్లకు చెత్తపన్ను వసూళ్లు నిలుపుదల చేస్తూ ఉన్నతస్థాయి నుంచి మౌఖిక ఆదేశాలు చేశారని పేర్కొన్నారు. చెత్తపన్ను భారం తొలగించడం సామాన్యులకు మేలు చేస్తోందని వెల్లడించారు. చివరకు ప్రజలే వైసీపీ ప్రభుత్వాన్ని ఓటు అస్త్రంతో సాగనంపడంతో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు చెత్తపన్ను వసూళ్లను నిలుపుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు.

**రూ.వందల కోట్లతో రుషికొండలో రహస్య రాజమహల్**

రుషికొండపై పర్యాటక రిసార్టును ధ్వంసం చేసి ప్రజాధనంతో జగన్ విలాసవంతమైన రాజమహల్ నిర్మించారని, అనుమతి లేదని, చట్ట విరుద్ధమని ప్రజావేదికను కూల్చేసిన జగన్... రుషికొండలో రాజమహల్‌కు అనుమతులు ఎలా వచ్చాయో చెప్పాలని బాలాజి డిమాండ్ చేశారు. రూ.500 కోట్ల ప్రజాధనంతో నిర్మించిన భవనాలను ఎవరి కోసం నిర్మించారో, అధికారులకు సైతం తెలియదని వెల్లడించారు. ప్రభుత్వం ఏదైనా కట్టడం చేపడితే దాని ఖర్చు, విస్తీర్ణం, వసతుల కల్పన వంటి వివరాలను వెల్లడిస్తుందని, దానికి భిన్నంగా దేశంలో ఎక్కడాలేని విధంగా అత్యంత గోప్యంగా ఈ భవనాలు నిర్మించారని ఆరోపించారు. . లాభాల్లో నడుస్తున్న పర్యాటక రిసార్టును ధ్వసం చేసి మరో నిర్మాణం ఎందుకు చేపట్టారో చెప్పలేదన్నారు. ఈ కట్టడాన్ని ప్రజాపయోగకర భవనంగా మార్చి అందుబాటులో తేవాలని బాలాజి డిమాండ్ చేశారు.

## కోటనందూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు





అక్షరవిజేత, కోటనందూరు : ముస్లింలకు అతి పవిత్రమైన పండుగలలో రంజాన్ తర్వాత బక్రీద్. ఈ పండుగ రంజాన్ ముగిసిన 70 రోజుల తర్వాత వస్తుంది. బక్రీద్ అనగా త్యాగానికి ప్రతిరూపం చెడును తొలగించి మంచిని నింపే పండుగ అని ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు జరుపుకుంటారు. కాకినాడ జిల్లా మస్జిద్ ఏ రసూల్ మసీదులో షేక్ మీరాబాయి ఆధ్వర్యంలో ఇమామ్ మౌజాన్ ల ద్వారా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఒకరిని ఒకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా షేక్ మీరాబాయి మాట్లాడుతూ ముస్లిం లకు త్యాగాల పండుగ అని, ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ తన కుమారుడిని బలి ఇస్తున్నప్పుడు అల్లా దేవదూతలు అతని కొడుకుని తీసివేసి గొర్రె పిల్లను ఉంచారని, అప్పటినుండి బక్రీద్ పండుగ కొనసాగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎండి ఖాన్, పటాన్ నాగూర్, ఎండి రెహ్మాన్, పఠాన్ హుస్సేన్, షేక్ మస్తాన్, షేక్ దర్గా, సుమారు 100 మంది ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
మంగళవారం జూన్ 18,2024

## అసంఘటిత కార్మికులకు ప్రతి నెలా పది రోజుల పని దినాలు కల్పించాలి

**కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి**

**ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో స్థానికులకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి**

**జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్**



అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణలో పేదలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం తన విధానాలను రూపొందించాలని, అసంఘటిత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రభుత్వం తరఫున గుర్తింపు కార్డులు ఇచ్చి, గుర్తింపు కార్డులు తీసుకున్న ప్రతి కార్మికునికి నెలకు పది రోజుల పని దినాలకు తగ్గకుండా రోజు వేతనంతో కూడిన పని కల్పించాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్ చేశారు. హైదరాబాద్లోని మెట్టు గూడలో ఉన్న పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన జై స్వరాజ్ పార్టీ కార్మిక యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అసంఘటిత కార్మికుల సమస్యల పోరాటాలకు త్వరలో కార్యాచరణ చేపడుతామని చెప్పారు.

" తెలంగాణ రాష్ట్రంలో సుమారు కోటి మందికి పైగా అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది రోజు కూలీలే. పని దొరికితే పండగ లేక పోతే ఎండుడే అన్నట్లుగా వారి జీవితాలు ఉన్నాయి. నెలలో పదిహేను రోజుల నుంచి ఇరవై రోజుల పని దొరికితే మహా గగనంగా ఉంది. వచ్చిన కూలితో ఇంటి కిరాయి, కుటుంబ పోషణకే సరిపోవడం లేదు. ఇక పిల్లల చదువులు, అనారోగ్య సమస్యల వంటివి అదనం. వీటికి తోడు వలస కార్మికుల పోటీ ఉంది. దీంతో పని దినాలు తగ్గుతున్నాయి.

జై స్వరాజ్ పార్టీ పేదలు లేని తెలంగాణ ఏర్పడాలని కోరుకుంటూ పోరాటాలకు శ్రీకారం చుట్టింది. పేదలు లేని సమాజ నిర్మాణం జరగాలంటే ముందుగా అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అందుకే జై స్వరాజ్ పార్టీ అసంఘటిత కార్మికులకు ప్రతి నెలా పది రోజుల కనీస పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తోంది. అలాగే ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో స్థానికులకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి" అని కేఎస్ఆర్ గౌడ అన్నారు.

అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు, కనీస పని దినాల కోసం ఉద్యమం చేపడతామని జై స్వరాజ్ పార్టీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు గోలుకొండ రత్నం అన్నారు. వీటితో పాటు ఇతర డిమాండ్ల సాధన కోసం త్వరలో కార్యాచరణ చేపడుతామని ఆయన చెప్పారు. జై స్వరాజ్ పార్టీ కార్మిక యూనియన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన సుగూరు శ్రీనివాస్, మాటూరి కృష్ణ మోహన్ లకు జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడెం బిక్షపతి, నాయకులు ఇంద్రాల సత్యనారాయణ, గూడెం రాజ్ కుమార్, తప్పెట్ల ఏలియా, ఇంజ గణేష్, కొమ్ము యల్లయ్య, బొడిగ అంజయ్య, రంగల నవీన్, తప్పెట్ల జయరాజ్, జంగ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట అడ్డ రోడ్డు సెంటర్ ఈద్గా వద్ద బక్రీద్ నమాజు చదివిన ముస్లిం సోదరులు...



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట అడ్డ రోడ్డు సెంటర్ ఈద్గావద్ద బక్రీద్ నమాజు చదివిన ముస్లిం సోదరులు

## పాత్రికేయ మిత్రులకు ఎమ్మార్పీఎస్ పక్షాన ఉద్యమ నమస్కారాలు...

**మాదిగల మరియు ఉప కులాల కళ సహకారం అయ్యే రోజు దగ్గరలోనే...**

**దండోరా 30సం" రాల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం విజయ తీరాలకు చేరబోతుంది...**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు - కొడిగంటి మల్లికార్జున్ మాదిగ...**

**ఎం ఎస్ పి - జిల్లా ఉప అధ్యక్షుడు పి.నర్సింలు మాదిగ**



అక్షర విజేత, తాండూరు

బుదవారం తాండూర్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొన్నారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ దండోరా ఉద్యమం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించటం కోసం 30సం" రాలుగా పోరాటం చేసి యిప్పుడు విజయానికి చేరువ అయ్యిందని ఆనందం వెక్తం చేశారు మాదిగ మరియు ఉప కులాల కళ సహకారం కానుంది అన్నారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఇంతటి మహత్తర పోరాటం భారత దేశ చరిత్రలో సువర్ణఅక్షరాలతో నిలుస్తుందనీ అన్నారు..ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఈ నెల ఫిబ్రవరి 6 7 8 తేదీల్లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చెంద్రచూడ్ గారి తోపాటు 6గురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 3రోజులు పాటు వర్గీకరణ ఎంత కీలకమో మాదిగలకు అయా రాష్ట్రాల్లో జరుగుతున్న వెనుకబాటు తనాన్ని పంజాబ్ హర్యానా తమిళనాడు కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన అడ్వకేట్ జనరల్ తమ వాదనలు వినిపించారు.. సుదీర్ఘ విచారణ జరిపి రాజ్యాంగ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తూన్నట్లు ఆర్డినెన్సు జారీచేసింది అని గుర్తు చేశారు అదే సమయంలో మాకు ఈ దేశ న్యాయ వ్యవస్థ మీదా సంపూర్ణ నమ్మకం ఉందనీ మా పోరాటంలో న్యాయముందనీ కచ్చితంగా న్యాయం గెలుస్తుంది ఆశాభావం వ్యక్తం చేశారు మాదిగ మరియు ఉప కులాల ప్రజలు విజయోత్సవాలు చేసుకోడానికి సిద్ధం కావాలని కోరారు... ఈ నెల 25న ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశం నిర్వహించి మా భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని మల్లికార్జున్ మాదిగ అన్నారు ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు నర్సింలు మాదిగ - ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు - బి. కృష్ణ మాదిగ - ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి జి.ప్రకాష్ మాదిగ - ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి దప్పు మహేందర్ మాదిగ - ఎం ఎస్ ఎఫ్ నాయకులు శ్రీనివాస్ మాదిగ - వెంకట్ మాదిగ తదితరులు వున్నారు...

## కొండమల్లేపల్లిలో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంతో పాటు కొండమల్లేపల్లి పట్టణంలోని ముస్లీం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం మజీద్ ను చేరుకొని అక్కడి నుంచి తక్బీర్ చేసుకుంటూ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళాశాల దగ్గర ఉన్న ఇద్గాను చేరుకున్నారు మౌలానా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఎండి నజీర్ మౌలానా ఖాస్మి మాట్లాడుతూ ఇబ్రహీం ప్రవక్త స్ఫూర్తితో దైవ మార్గంలో ప్రాణాన్ని సైతం త్యాగం చేసుకుంటూ ముస్లిం సోదరులు బక్రీద్ రోజు నమాజ్ పూర్తయిన తర్వాత ఖుర్బానీ ఇస్తారు ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది హజ్ యాత్రికులు బక్రీద్ రోజు మక్కాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు ఇస్లాం సాంప్రదాయ ప్రకారం బక్రీద్ పండుగను పవిత్ర దినంగా భావిస్తారు ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని ఇస్లాం సూత్రాలు త్యాగనిరతి తోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవత్వం అనేది బక్రీద్ పండుగ తెలుతుందన్నారు అనంతరం ప్రత్యేక నమాజ్ నిర్వహించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ లు చెప్పుకున్నారు వందల సంఖ్యలో ముస్లీం సోదరులు ఈద్గాకు తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు ఎండి నజీర్ మౌలానా ఖాస్మి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీస్ పటిష్ట బందోబస్తును నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ మస్జీద్ ల ఇమామ్ లు, మస్జిద్ కమిటీ సభ్యులు, ఈద్గా కమిటీ సభ్యులు, పట్టణ ముస్లింలతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా ప్రార్థనలో పాల్గొన్నారు.

## నాదెండ్ల లక్ష్మణ్ మనుమల్ల నూతన వస్త్రముల ఫంక్షన్కువిచ్చేసిన చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణం,నన్నపనేని కళ్యాణ మండపం నందు నాదెండ్ల లక్ష్మణ్ మనుమల నూతన వస్త్రముల ఫంక్షన్ కు విచ్చేసి ఆశీర్వదించిన చిలకలూరిపేట శాసన సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు

## వైన్స్ పర్మిట్ రూంలో ఈగలతో చేస్తున్న చికెన్ ఫ్రై



అక్షరవిజేత, ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో ఓ వైన్స్ పర్మిట్ రూంలో ఒక వ్యక్తి చికెన్ ఫ్రై తీసుకోగా తినే సమయంలో చికెన్ ముక్కలో ఈగ కనబడడంతో ఆ వ్యక్తి అవాక్కయ్యాడు. ఇదేమిటీ అని వెయిటర్ ను ప్రశ్నిస్తే తీసి పారేసేయ్ అని దురుసుగా మాట్లాడాడు. సంబంధిత యజమాని అడగక మరో చికెన్ ముక్క ఇస్తాలే అని సమాధానం చెప్పారు. ఇలా అపరిశుభ్రంగా అమ్ముతున్న అమ్మకందారులపై అధికారులు చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారం అందించాలని, వీటిపై వెంటనే సంబంధిత మండల స్థాయి అలాగే ఫుడ్ ఇన్స్పెక్టర్ చర్యలు తీసుకొని ఆహరం మరియు ఇతర పిండి పదార్థాలపై తనిఖీలు చేపట్టాలని నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేలా అధికారులు చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిబంధనలను పాటించకుండా విక్రయిస్తున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వర్షాకాలం ప్రభావం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి మాజీ మంత్రి

**ప్రజల సంక్షేమమే తన ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ మంత్రి,**

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**



అక్షర విజేత మహేశ్వరం

మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం,రాత్రి 8 అవుతున్నా, కూడా ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం గా భావించి, ప్రజా సేవలో అమ్మ సబితమ్మ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పర్యటనలో భాగంగా మీర్పేట్ నుంచి జిల్లెల్లగూడ రోడ్ వెళ్లేదారిలో మీర్పేట్ చౌరస్తాలో భారీ వర్షానికి నీళ్లు నిలవడంతో చూసి కాన్వాయ్ ను ఆపి పరిశీలించి వెంటనే ఆ నీటిని తొలగించాలని, మరియు వర్షాకాల ప్రభావం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు, అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులను, ఆదేశించిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు. సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్యే వెంట, మీర్పేట్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి.దుర్గా దీప్లాల్ చౌహాన్ , మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ. అర్కల కామేష్ రెడ్డి , ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్కల భూపాల్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
మంగళవారం జూన్ 18,2024

# ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన

## ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్





అక్షర విజేత నిజాంసాగర్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ ఆసుపత్రి ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రి లో %శీజూ% రిజిస్టర్ ను పరిశీలించారు.. రోగులతో ముచ్చటించి ఆసుపత్రి లో గల సౌకర్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. నియోజకవర్గం లో ఎటువంటి అవినీతి జరిగిన సహించలేదు. ఎవరు అవినీతికి పాల్పడిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో 36 కోట్లు కొత్తగా రోడ్లు మరియు బ్రిడ్జి ల నిర్మాణం కొరకు మంజూరు చేయడం జరిగింది. మారుముల గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అధికారులతో కో ఆర్డినేషన్ మీటింగ్ షెడ్యూలుని విడుదల చేసారు. మండలాలలో ఏవైనా సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల



అక్షరవిజేత,శ్రీకాళహస్తి:

బక్రీద్ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ ఈ పండుగ సందర్భంగా ఈద్ ముబారక్ చెప్పడానికి ఈదుల గుంట ఈద్గా మరియు గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న ఈద్గాకు హాజరైన శ్రీకాళహస్తి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఈద్గా కమిటీ మరియు ముస్లిం మత పెద్దలు సాదరంగా ఆహ్వానించి ముస్లిం సంప్రదాయ శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుముస్లిం వార్డులో ఓట్లు భారీ మెజారిటీ వచ్చినందుకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తూఅనంతరం గత 5 ఏళ్ల పాలనలో ముస్లిమ్స్ అభివృద్ధి వెనకబడిందని రాబోయే 6నెలల్లో ఈద్గా మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయిస్తానని ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, జామియమసీద్,ముక్తవల్లి,భాష,ఖాదర్ భాష, మస్తాన్, ఆరీఫ్, తదితర నాయకులు బాల్గొన్నారు



# హైదరాబాద్ నగరంలో నడిబొడ్డున మైనర్ బాలికపై అత్యాచారం

## కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే రామచంద్రనాయక్



అక్షర విజేత మరిపెడ:-

12 ఏళ్ల మైనర్ బాలికను హత్య చేసి తగలబెట్టి చెత్త కుప్పలో పడేయగా పురుగులు పట్టిన స్థితిలో మృతదేహం లభ్యం.ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన బాలిక తప్పిపోయి వారం రోజులైనా పోలీసుల నిర్యక్ష్యం వల్లే బాలిక చనిపోయిందని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మా తండాకు చెందిన ఓ నిరుపేద కుటుంబం ఇద్దరు పిల్లలతో కలిసి హైదరాబాద్ నగరానికి వలస వచ్చి ఉంటున్నారు.

ఈనెల 7న వారి పెద్ద కుమార్తె (12) కిరాణా షాపు వద్దకి వెళ్లి వస్తానని తిరిగిరాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయగా చుట్టుపక్కల ప్రాంతాలు వెతకగా చివరికి వారం రోజుల తరువాత చెత్తకుప్పలో తగలబెట్టి పురుగులు పట్టిన స్థితిలో మృతదేహం లభ్యం.

పోలీసులు అక్కడ సీసీటీవీ కెమెరాలు లేవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి వదిలించుకున్నారని.. సరైన సమయంలో పోలీసులు స్పందించి ఉంటే తమ బిడ్డ దక్కదని రోదిస్తున్న బాలిక తల్లితండ్రులు సోమవారం అగత్యానికి పాల్పడ్డ బాధ్యత బాలిక కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు బాధిత కుటుంబానికి పరామర్శించిన మంత్రి సీతక్క ముందు కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ తాళ్లపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం వెంటనే 40 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

## ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

## పాల్గొన్న ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు







అక్షర విజేత, తాండూరు :

తాండూరు నియోజకవర్గంలో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తాండూరు మండలం చెన్గేష్పూర్, ఖాన్జాపూర్ ఈద్గాల వద్ద నిర్వహించిన ప్రాంతంలో వేలాదిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని తాండూరు యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. నమాజ్ ప్రార్థనల సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ముషీరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే ఏం నారాయణరావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్ కూడా తాండూర్ లో జరిగిన వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.తాండూరు మండల పరిధిలోని నారాయణపూర్, బెల్కటూరు, గోపనపల్లి,గౌతాపూర్, మల్కాపూర్, జినుగుర్తి,సంఘం కలాన్, కొత్లాపూర్, అంతారం , దస్తగిరి పేట, ఉదండాపూర్ కరణ్ కోట్ గ్రామాలలో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు మసీదులలో నిర్వహించారు దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకున్నారు.. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని మత ప్రవక్తలు(ఖాజీలు ) నమాజ్ ప్రార్థనలలో తెలిపారు.అన్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.

# మరిపెడ లో పర్యటించిన మంత్రి సీతక్క



అక్షర విజేత మరిపెడ:-

మహబూబాబాద్ జిల్లా మరిపెడ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఎం.పి బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి పర్యటించిన పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం కురవి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పర్యటించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం.

## సామూహిక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు



బోనకల్ జూన్ 17 అక్షర విజేత : బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ ఈద్-ఉల్ ఆదా పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల వద్ద ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధనలు జరుపుకున్నారు .త్యాగానికి ప్రతిక అయినా బక్రీద్,దయ,భక్తికి విశ్వాసంగా ముస్లిం సోదరులందరూ మత పెద్దలతో కలిసి ఒకరికి ఒకరు అలాయి బలై తీసుకొని పండుగను పవిత్రంగా జరుపుకున్నారు.ముస్లిం సోదరులకు అల్లా అనుగ్రహం మహమ్మద్ ప్రవక్త ఆస్తులతో సుఖశాంతులతో మెలగాలని రాజకీయ పార్టీల నాయకులు,పెద్దలు,వివిధ గ్రామాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బావని కర్రతో కొట్టగా బలమైన గాయంతో మృతి



అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలం దంటా కుంట తండా గ్రామ పంచాయతీకీ చెందిన భూక్యా. లక్ష్మి తన భర్త భూక్యా.మంత్రి ఇద్దరు గొడవ పడుతుండగా అట్టి విషయం, భూక్యా.లక్ష్మి తన అన్నదమ్ములకు అయినా గుగులత్ మురళి బొద్య గుగులోత్ పాండుకు తెలియజేయగా, వాళ్ళు తన తండా వెంకీట్యా తండా నుంచి దంట కుంటా తండకు వచ్చి మంత్రిని, మందలిస్తుండగా ఈ క్రమంలో భూక్యా.మంత్రి తండ్రి లాల్యా, లంబాడ, దుబ్బ తండా ,దంట కుంట తండా (నిందితుడు), లక్ష్మీ పెదనాన్న కొడుకు అయిన గుగులోత్. పాండు తండ్రి బావ్ సింగ్, 35 సంవత్సరాలు, గ్రామం. వెంకట్య తండా,(మృతుడు) అతన్ని కర్రతో తల పై కొట్టగా బలమైన గాయం కాగా, అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తీసుకెళ్లి అక్కడినుండి హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయినాడు. ఇట్టి విషయం పై మృతుని బార్య గూగులోథ్ .మంగా దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మరిపెడ సిఐ హతి రామ్ నాయక్ నాయక్ తెలిపారు.



SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## త్యాగం భక్తి విశ్వశాలలకు ప్రతీక బక్రీద్ పండుగ ఎండి అఫ్జల్ బేగ్



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ నేదునూరు గ్రామంలో బక్రీద్ పండుగ సందర్బంగా కందుకూరు మండలం కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ త్యాగం, భక్తి, విశ్వసాలకు ప్రతీక బక్రీద్ పర్వదినం.ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ త్యాగం, కరుణ మరియు ఐక్యత అలవర్చుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ,సంగం అధ్యక్షులు నిజమోద్దీన్,అబ్దుల్ గఫూర్, సలావాద్దీన్,ఖాసీం,అబ్దుల్ లతీఫ్,అన్వార్, సలవాద్దీన్,నయుంబేగ్,చాన్ఫషా, ఇలియాజ్, ఫయాజ్ బేగ్, అమీన్ బేగ్, జాఫర్ బేగ్,రఫీక్ బేగ్, మస్తాన్, జూలని, ఖలీం బేగ్, ఆమెర్ బేగ్, అబ్దుల్ రహమాన్, అలీం బేగ్,సోహెల్ బేగ్, మున్వర్, గ్రామ ముస్లిం పెద్దలు , చిన్నారులు పాల్గొన్నారు

## ముదిమాణిక్యం గ్రామం లో పెండింగ్ లో ఉన్న ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ చేయండి

### బీజేపీ నాయకులు పోలోజు సంతోష్



అక్షర విజేత: చిగురుమామిడి
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరూ గ్యారెంటీలకు గ్రామస్తులు అప్లై చేసుకున్నారు. కానీ ఈ పథకాలు అధికారుల తప్పిదం వల్ల పలు కుటుంబాలకు అందని ద్రాక్షగా మారాయని బీజేపీ నాయకులు పోలోజు సంతోష్ అన్నారు.ఇందులో అధికారులు ప్రజ సమస్యల పట్ల వ్యవహరించిన తీరు వారి పనితీరుకు అద్దం పడుతుదన్నరు.ప్రజా పాలనలో అప్లై చేసుకున్న దాదాపు 100 కుటుంబాల దరఖాస్తులను ప్రభుత్వం ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం తో ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకం అమలు కాకపోవడంతో గత మూడు నెలలుగా అర్హులైనటువంటి పేదలు కరెంటు బిల్లు లు చెల్లిస్తు ఇబ్బందులు పడుతున్నారనీ ఇప్పటికైనా స్థానిక మంత్రి స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి ముదిమాణిక్యం గ్రామంలో పూర్తిస్థాయి సర్వే చేసి అర్హులందరికీ గృహ జ్యోతి పథకం తో పాటు ఇతర పథకాలు అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు గత మూడు నెలలుగా వారు చెల్లించిన కరెంటు బిల్లులను తిరిగి వారికి ఇప్పించాలన్నారు భవిష్యత్తులో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూడాలన్నారు లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు

## విదేశీ పర్యటన పూర్తిచేసుకోని వచ్చిన

### బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో /నిజాంసాగర్
హైదరాబాద్ లో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర గిరిజన విభాగ ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ గారు, మరియు జాకోర సొసైటీ చైర్మన్ బర్దావల్ దశరథ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందా దత్తు ,చిన్న బాన్సువాడ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్

## ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం



అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ పట్టణంలోని రజక సంఘం బిజోన్ కమిటీ అధ్యక్షులు నడి గోట తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ కే పాఠశాల ముందు గల వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం రజక సంఘం గౌరవ అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య అధ్యక్షతన సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ 70 ఏళ్ల క్రితం తెలంగాణ గడ్డమీద వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగింది. ఆ పోరాటంలో ప్రజలందరినీ మేలుకొలిపే పోరాటంలో ప్రధానంగా మహిళా లోకాన్ని అట్టడుగున ఉన్నటువంటి ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చి పోరాడినటువంటి వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమె పోరాట ఫలితం ఒక రజకులకే కాదు సమస్త పేదలందరికీ వెట్టి చాకిరికి గురైనటువంటి అనేక సబ్బండ కులాల కోసం ఆమె తిరుగుబాటు చేసిందని 1818లో ఉమ్మడి వరంగల్ జిల్లా కిష్టాపురం అనే గ్రామంలో పుట్టింది. తన 15వ ఏటనే చిట్యాల నరసయ్యతో వివాహం జరిగినది. తనకు ఆరుగురు సంతానమని ఒక కుమార్తె ఐదుగురు కుమారులు కులవృత్తి చేసుకొని బ్రతికే చాలా పేద కుటుంబం. కులవృత్తిలో గిట్టుబాటు కాక ఎన్ని రోజులు ఇలా వెట్టి చాకిరి చేయాలి అని నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసు కొని వ్యవసాయం చేస్తూ ఉండగా 40 గ్రామాలకు అధిపతి ఆ ప్రాంత జమిందారి అయిన విసునూరి రామచంద్రారెడ్డికి అక్కడ ఉన్నటువంటి పట్వారీ సమాచారం అందించగా కోతకు వచ్చినటువంటి పంటను తీసుకోకుండా అడ్డుపడి వెట్టి చాకిరి చేసుకునే మీరు సొంతగా వ్యవసాయం చేస్తే మాకు చాకిరి ఎవరు చేయాలి అంటూ దౌర్జన్యం చేశారు. ఆనాడు ఆంధ్ర మహాసభ రావి నారాయణరెడ్డి తొలి ఛైర్మెన్ గా భువనగిరి ప్రాంతంలో ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, భీమరెడ్డి నరసింహారెడ్డి, గర్వభుక్షం అనేకమంది కమ్యూనిస్టు యోధులు ఆమెకు అండగా నిలబడి ఆంధ్ర మహాసభ నాయకత్వాన వెట్టికి వ్యతిరేఖంగా పోరాడి ఐలమ్మను ఒక స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఇల్లునే ఒక కార్యాలయంగా మార్చి దొరకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు అందరూ కలిసి వెళ్లి పంటను కోసి వడ్లను తీసుకువచ్చి ఇంట్లో పోసి ఆమెకు అండగా నిలబడ్డారు. చాకలి ఐలమ్మ పోరాటం వ్యవసాయం నుండి మొదలుకొని యావత్తు తెలంగాణలో దున్నేవాడిదే భూమి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళింది. ఆ యొక్క పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాలు భూమిని పేద ప్రజలకు పంచిపెట్టారు. ఆ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారు. ఐలమ్మ రగిలించిన భూ పోరాటంలో దొరలు, జాగిదారులు, నిజాం సర్కారు కూడా కూలిపోయింది అని అన్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో క్యాతనపల్లి మునిసిపాలిటి 20వ వార్డు కౌన్సిలర్ బోయినపల్లి అనిల్ రావు, సిపిఐ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్, సి ఐ టి యు మందమర్రి ఏరియా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి వెంకటస్వామి, ఎస్ఆర్కె పాఠశాల కరస్పాండెంట్ పెద్దపల్లి ఉప్పలయ్య, రజక సంఘం ఉపాధ్యక్షులు నడిగోట శంకర్, మహిళా అధ్యక్షురాలు జలిగపు రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి మణికంఠ రాజయ్య తదితరులు హాజరయ్యారు.

## 19 న నీట్ పేపర్ లీకేజీ పై స్టూడెంట్ మార్చ్ ను విజయవంతం చేయండి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
నీట్ పేపర్ లీకేజీ పై 19 న స్టూడెంట్ మార్చ్ ను విజయవంతం చేయాలనీ విద్యార్థి సంఘాలు కోరారు. సోమవారం నగరంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని (ఎన్ ఎస్ యు ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు, ఏ ఐ పి ఎస్ యు, ఎస్ ఎఫ్ ఐ) ప్రెస్ మీట్ నిర్వహిండం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు వరదబట్టు వేణు రాజ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నరేందర్, జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఏఐపీఎస్యు జిల్లా కార్యదర్శి అనిల్, విద్యార్థి సంఘాల నాయకులు నితిన్ రెడ్డి, ప్రసాద్, అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి





అక్షర విజేత మహేశ్వరం
త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా టీపీసీసీ ప్రతినిధి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్త అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటి చెపుతోందని దేప భాస్కర్ రెడ్డి, అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్ ఎంపీనీ కలిసిన నాయకులు





అక్షర విజేత పిట్లం.
జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ను ఆదివారం హైదరాబాదులో తన నివాసంలో నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినారు. ఎంపీ వారికి ధన్యవాదములు తెలిపారు. ఎవరికీ ఏ సమస్యలున్నా నిర్భయంగా తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ ప్రతిష్ట కొరకు పాటుపడిన వారికి భవిష్యత్తులో మంచి రోజులు ఉంటాయని ఆయన తెలిపారు.
జహీరాబాద్ పార్లమెంటరీ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తానని, పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగ సమస్యను తీరుస్తానని అన్నారు. బోధన్ నుండి బీదర్ వరకు వయా బాన్సువాడ ,పిట్లం మీదుగా రైల్వే మార్గం కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ నల్లవాగు ప్రాజెక్టు మాజీ చైర్మన్ గుండు నరేందర్ పిట్లం మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి పిట్లం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నీలకంఠ లోక శ్రీనివాస్ పాల్గొన్నారు.



విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCI ENAE NOTIFICA
విజేత
మంగళవారం జూన్ 18,2024

## రాష్ట్రంలో సంక్షేమం పాటు అభివృద్ధి చేస్తాం... బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ:



అక్షర విజేత,విస్సన్నపేట
ఎన్.డి. ఎ కూటమి అధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తామని భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ సోమవారం అన్నారు. విసన్నపేట గ్రామానికి చెందిన విజయ విలాస్ హెూటల్ వద్ద ఉన్న పాన్ షాప్ యజమాని అయిన నబీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొళ్ళమూడి సత్యవాణి గారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తిరువూరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయనతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి బాజీ మాట్లాడుతూ బీజేపీ పార్టీలో విస్సన్నపేట మండలానికి ఉన్న విశిష్టతను, గొప్పతనాన్ని తెలియ చేసి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఎన్డీఏ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మరియు కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా అందిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ పెనుగొండ రామచంద్రరావు,ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పోలే శాంతి,విసన్నపేట మండల పార్టీ అధ్యక్షురాలు తోకల సుమ శంకర్, ఎస్సీ మోర్చా ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ కమలాకర్, కార్యదర్శి తోకల శంకర్, ఎస్సీ మోర్చా నాయకులు కొక్కరిగడ్డ నాగరాజు, ఆర్యవైశ్య ప్రముఖులు గంగిశెట్టి మధు, కిసాన్ మోర్చా ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల వెంకట శ్రీనివాసరావు, కార్యదర్శి కొంగర రామారావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అబ్బినేని చంద్రశేఖర్ (బాబు), ఓ బి సి జిల్లా కార్యదర్శి పిల్లి యలమందరావు, మండల అధ్యక్షులు గ్రంధి వెంకటేశ్వరరావు, ఏ కొండూరు మండల ప్రధాన కార్యదర్శి కంకట శ్రీనివాసరావు, ఏ కొండూరు ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బణావతు గాంధీ, ఏ కొండూరు మండల ఓబీసీ అధ్యక్షులు నాగ సురేంద్రనాథ్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన షబ్బీర్ అలీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి పట్టణానికి చేందిన వి. రాజేందర్ భార్య భగ్యలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ గారు వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి లలిత గారికి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 1,10,000/- రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి భాగ్యలక్ష్మి గారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, కామారెడ్డి మున్సిపల్ చైమన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నరేష్ పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



అక్షర విజేత గద్వాల బ్యూరో:
లిప్రమాదవశాత్తు చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ 2లక్షలు బీమా చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
గద్వాల టౌన్ చింతలపేట (32వ వార్డ్ )కీ చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నెమలి కంటి ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో మరణించారు కాబట్టి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం లో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబానికి 2 లక్షల ప్రమాద బీమా కింద 2.00.000 లక్షల రూపాయల చెక్కును గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవరణ నందు ( 32వ వార్డ్ )కీ చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నెమలి కంటి ఆంజనేయులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాబట్టి బిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయలు మంజూరు కావడం అయినది. సంధర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నెమలి కంటి ఆంజనేయులు భార్య (నామిని) నెమలికంటి శకుంతలమ్మ కీ రెండు లక్షలు రూపాయలు చెక్కును అందజేయడం జరిగినది.

ఎమ్మెల్యే మాట్లాడుతూ....

బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పేద ప్రజలకు అండగా నిలిచారు గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పింఛన్, మిషన్ భగీరథ, అలాగే అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలే లబ్ధి పొందే విధంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ గారిని పేర్కొన్నారు.

ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి, గద్వాల్ ఎమ్మెల్యే కి బిఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు, రామకృష్ణ శెట్టి, మాజీ ఛైర్మన్ జి వేణుగోపాల గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాములు , రాజేష్ ,రామాంజనేయులు, లక్ష్మన్న, నర్సింహులు , దౌలన్న నర్సింహులు, రాజు, రవి, రాజు, ధరూర్ , గట్టు , కె.టి దొడ్డి మండల పార్టీ యూత్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సంతోష్, శేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల





అక్షరవిజేత,శ్రీకాళహస్తి:
బక్రీద్ ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైన పండుగ ఈ పండుగ సందర్భంగా ఈద్ ముబారక్ చెప్పడానికి ఈదుల గుంట ఈద్గా మరియు గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న ఈద్గాకు హాజరైన శ్రీకాళహస్తి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఈద్గా కమిటీ మరియు ముస్లిం మత పెద్దలు సాదరంగా ఆహ్వానించి ముస్లిం సంప్రదాయ శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మొదటగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుముస్లిం వార్డులో ఓట్లు భారీ మెజారిటీ వచ్చినందుకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తూఅనంతరం గత 5 ఏళ్ల పాలనలో ముస్లిమ్స్ అభివృద్ధి వెనకబడిందని రాబోయే 6నెలల్లో ఈద్గా మరమ్మత్తులు చేసి అభివృద్ధి చేయిస్తానని ముస్లిం సోదరుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, జామియమసీద్,ముక్తవల్లి,భాష,ఖాదర్ భాష, మస్తాన్, ఆరీఫ్, తదితర నాయకులు బాల్గొన్నారు

## బాధితులకు ఫోన్లు అప్పగించిన నిజాంసాగర్ ఎస్ ఐ సుధాకర్



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన పి.లచ్చయ్య,మల్లూరు తాండకు చెందిన డి. దశరథ్ నెలరోజుల క్రితం తమ ఫోన్ల ను పోగొట్టుకున్నారు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వారి ఫోన్ లను గుర్తించి ఎస్ఐ సుధాకర్ వారికి అప్పగించారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు

## చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరు మృతి



అక్షర విజేత నిజాంసాగర్
కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో చేపలు పట్టేందుకు వెళ్లి నీటిలో మునిగి మృతి చెందాడు ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి తాండకు చెందిన కేతావత్ జైపాల్ సన్నాఫ్ అంబర్ నాయక్ సోమవారం నాడు అసంపల్లి గ్రామ శివారులో చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి ఈత రాక నీటిలో మునిగి అక్కడే చనిపోయాడు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ తెలిపారు

## నూకల నరేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ ప్రెస్ క్లబ్



అక్షర విజేత మరిపెడ:-
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలోని పురుషోత్తమాయగూడెంలో నరేష్ రెడ్డి అభిమానులు,పార్టీ కార్యకర్తలు నిర్వహించగా మండల ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై,శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పర్వతం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి మారం అనంత రాములు, ఎలక్ట్రానిక్ మీడియా డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గండి విష్ణు, సీనియర్ రిపోర్టర్ దాసరోజు బాలకృష్ణ,గండి నాగరాజు,కారంపూడి వెంకటేశ్వర్లు,దేవరశెట్టి శ్రీశైలం,గంధసిరి ఉప్పలయ్య,ప్రవీణ్,రాంపల్లి కపిల్,చింత వెంకన్న,సురేష్,రమేష్ , బాశిపంగు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## నాచారం వాసవి సత్రం చైర్మన్ కొమరవెల్లి శంకరయ్య కు సన్మానం



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా నాచారం దేవస్థానం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదానం సత్రం వృద్ధాశ్రమం చైర్మన్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కొమరవెల్లి శంకరయ్యకు సోమవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొమరవెల్లి శంకరయ్య మాట్లాడుతూ నా మీద నమ్మకంతో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రం చైర్మన్ గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,సభ్యుల సహకారంతో సత్రం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.